Place your advertisements on website

https://rajadhanivartalu.com
call us at whatsapp

94406 62699

# రాజధాని వార్తలు

RAJADHANI VARTALU

ఏపి రాజధాని అమరావతి రైతులు ఇప్పటికీ ప్రభుత్వం నుండి తమ వార్షిక కౌలు చెల్లింపుల కోసం ఎదురు చూస్తున్నారు. ప్రభుత్వం వారి వార్షిక కౌలు వీలైనంత త్వరగా చెల్లిస్తుందని ఆశిస్తున్నాను. ప్రభుత్వం మరింత ఆలస్యం చేస్తే అవి సరైన పద్ధతి కానే కాదు- పి.హుస్సేన్ ఖాన్, ఎం.ఎస్.సి. ఎడిటర్, రాజధాని వార్తలు

rajadhanivartalu@gmail.com
94406 62699

అమరావతి సంపుటి (Vol) : 7 సంచిక (Issue) : 123 పేజీలు (Pages) : 8 వెల : రూ. 2.00 ఆంధ్రప్రదేశ్ 'రాజధాని' తొలి తెలుగు దినపత్రిక (Andhra Pradesh Capital's First Telugu Daily)

బుధవారం, 19 - 11 - 2025

94406 62699 rajadhanivartalu rajadhaniv www.rajadhanivartalu.com RNI No.: APTEL/2019/77985 Postal regd: GTR/114/2025-27 స్థాపితం : 2015

## చిన్నారుల మిస్సింగ్‌పై సుప్రీంకోర్టు ఆందోళన




**ఢిల్లీ:** ఇటీవల పలు రాష్ట్రాల్లో చిన్నారుల మిస్సింగ్‌పై మీడియాలో వార్తలు వచ్చిన విషయం తెలిసిందే. ఈ విషయంపై సుప్రీంకోర్టు దృష్టికి వచ్చింది. చిన్నారుల మిస్సింగ్‌పై న్యాయస్థానం ఆందోళన వ్యక్తం చేసింది. మంగళవారం చిన్నారుల మిస్సింగ్ అంశంపై విచారణ చేపట్టింది సుప్రీంకోర్టు. ఈ సందర్భంగా పలు కీలక సూచనలు చేసింది న్యాయస్థానం. ప్రతి ఎనిమిది నిమిషాలకొక చిన్నారి మిస్ అవుతున్నారనే వార్తలు వస్తున్నాయని సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ బీవీ నాగరత్న తెలిపారు. ఈ క్రమంలో దత్తత నిబంధనలు సరళీకృతం చేయాలని సూచించారు. పిల్లల దత్తత నిబంధనలు కఠినతరంగా ఉండటం వల్ల అక్రమ పద్ధతుల్లో దత్తత తీసుకుంటున్నారని వ్యాఖ్యానించారు నాగరత్న. చిన్నారుల మిస్సింగ్ అంశంపై జిల్లాకు ఒక నోడల్ అధికారిని ఏర్పాటు చేయాలని గత విచారణలో సూచించింది సుప్రీంకోర్టు. తెలంగాణలో అక్రమ దత్తత వ్యవహారంలో పలు కేసులు బయటకు వచ్చాయని న్యాయవాది గుర్తు చేశారు. ఈ విషయంపై అన్ని రాష్ట్రాలతో సమావేశాలు నిర్వహించేందుకు కొంత సమయం ఇవ్వాలని కోరారు అడిషనల్ సొలిసిటర్ జనరల్ ఐశ్వర్య భాటి.

## బీహార్ సిఎంగా నితీష్ కుమార్ ప్రమాణ స్వీకారానికి ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేష్‌కు ఆహ్వానం



**అమరావతి, (రాజధాని వార్తలు):** బిహార్ ముఖ్యమంత్రిగా నితీశ్ కుమార్ మరోసారి ప్రమాణ స్వీకారం చేయనున్నారు. అందుకు ముహూర్తం ఖరారు అయింది. సీఎం నితీశ్ కుమార్ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి హాజరు కావాలని సీఎం చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేశ్‌లకు ఆహ్వానం అందింది. నవంబర్ 20వ తేదీన వీరు బిహార్ వెళ్లనున్నారు. బిహార్ రాజధాని పాట్నాలో జరిగే సీఎం నితీశ్ కుమార్ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి సీఎం చంద్రబాబుతోపాటు మంత్రి నారా లోకేశ్ హాజరు కానున్నారు. బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీయే తరఫున ఏపీ విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ ప్రచారం నిర్వహించారు. అనంతరం ఆ రాష్ట్ర పారిశ్రామికవేత్తలతో ఏర్పాటు చేసిన పలు సమావేశాల్లో మంత్రి నారా లోకేశ్ పాల్గొన్నారు. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు సంబంధించిన వివరాలను బిహార్‌లోని పారిశ్రామికవేత్తలకు మంత్రి లోకేశ్ ఈ సందర్భంగా వివరించారు. 243 అసెంబ్లీ స్థానాలు ఉన్న బిహార్ అసెంబ్లీకి రెండు విడతలుగా.. నవంబర్ 6, 11 తేదీల్లో పోలింగ్ నిర్వహించారు. ఈ ఎన్నికల ఫలితాలను నవంబర్ 14వ తేదీన లెక్కించారు. ఈ ఎన్నికల్లో బిహార్ ఓటరు ఎన్డీయేకు వరుసగా మరోసారి పట్టం కట్టాడు. జేడీ (యూ) అధినేత నితీశ్ కుమార్ మరోసారి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టనున్నారు. అందుకోసం రాజధాని పాట్నాలో ఏర్పాట్లు చకచకా సాగుతున్నాయి. ఈ సీఎం నితీశ్ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి.. ఎన్డీయే భాగస్వామ్య పక్షాల పార్టీల అధినేతలు, మిత్రపక్షాలతోపాటు దేశంలోని అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులను ఆహ్వానించారు. ఈ కార్యక్రమానికి ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హెూం మంత్రి అమిత్ షాతోపాటు ఆయన కేబినెట్ సహచరులంతా హాజరువుతారని సమాచారం. సీఎం ప్రమాణ స్వీకార కార్యక్రమానికి భారీ ఎత్తున ప్రముఖులు వస్తుండడంతో.. పాట్నాలో భారీగా భద్రతా ఏర్పాట్లు చేస్తున్నారు.

## ఇటు ఏలూరు... అటు కాకినాడలో మావోల అరెస్ట్

**కాకినాడ, (రాజధాని వార్తలు):** ఏపీలో మావోయిస్టుల కలకలం రేగింది. అల్లూరి సీతారామారాజు జిల్లా మారేడుమిల్లి అడువుల్లో జరిగిన ఎన్‌కౌంటర్‌లో దొరికిన డైరీ ఆధారంగా రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో పోలీసుల సెర్చ్ ఆపరేషన్ కొనసాగుతోంది. ఇప్పటికే విజయవాడలోని కొత్త ఆటోనగర్‌లో దాదాపు 27 మంది మావో యిస్టులను పోలీసులు అరెస్ట్ చేశారు. ఓ బిల్డింగ్‌లో ఉన్నట్లు పక్కా సమాచారంతో గ్రేహౌండ్స్, అక్టోపస్ బలగాలు, జిల్లా పోలీసులు అక్కడకు చేరుకుని మావోయిస్టులను అదుపులోకి తీసుకుని రహస్య ప్రాంతానికి తరలించారు. ఇప్పుడు తాజాగా కాకినాడ జిల్లాలోనూ ఇద్దరు మావోయిస్టులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. మారేడుమిల్లి ఎన్‌కౌంటర్‌లో దొరికిన డెయిరీ ఆధారంగా వీరిని అరెస్ట్ చేసినట్లు పోలీసులు చెబుతున్నారు. అయితే వీరి వివరాలను మాత్రం పోలీసులు గుట్టుగా ఉంచుతున్నారు. మరికాసేపట్లో ఇద్దరు మావోయిస్టుల అరెస్ట్‌ను చూపించే అవకాశం ఉన్నట్లు సమాచారం. అటు ఏలూరులోనూ మావోయిస్టుల కలకలం రేగింది. ఏలూరు గ్రీన్ సిటీలో తల



దాచుకున్న మావోయిస్టులను పోలీసులు అరెస్ట్ చేశారు. పక్కా సమాచారంతో అక్కడకు చేరుకున్న పోలీసులు.. దాదాపు 11 మంది మావోలను అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. గ్రేహౌండ్ పోలీసులు అత్యంత రహస్యంగా ఆపరేషన్ కగా ర్‌ను నిర్వహించారు. గ్రీన్ సిటీలోని ఒక ఇంటిలో గత వారం రోజులుగా మావోలు తలదాచుకున్నట్లు సమాచారం. అయితే ఈ విషయాన్ని పోలీసులు ఇంకా ధృవీకరించలేదు.

## వైకుంఠ ద్వార దర్శనాలపై టీటీడీ నిర్ణయం ఇదే

**తిరుమల, (రాజధాని వార్తలు):** వైకుంఠ ద్వార దర్శనాల్లో సామాన్య భక్తులకే పెద్దపీట వేసింది టీటీడీ. వైకుంఠ ద్వార దర్శనం, టికెట్లు, ఏర్పాట్లపై మంగళవారం టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు మీడియాతో మాట్లాడుతూ.. వైకుంఠ ఏకాదశి, ద్వాదశి, ఆంగ్ల నూతన సంవత్సరం నాడు కేవలం సర్వదర్శనం ద్వారా భక్తులను దర్శనానికి అనుమతిస్తామని చెప్పారు. నవంబర్ 27 నుంచి డిసెంబర్ 1 వరకు ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్ చేసుకునే అవకాశం ఉంటుందన్నారు. డిసెంబర్ 2వ తేదీన భక్తులకు డిప్ ద్వారా దర్శన టోకెన్స్ కేటాయిస్తామని చెప్పారు. మొదటి మూడు రోజుల్లో కేవలం దర్శన టోకెన్లు ఉన్న భక్తులను మాత్రమే దర్శనానికి అనుమతిస్తామన్నారు. జనవరి 2వ తేదీ నుంచి 8వ తేదీ వరకు ప్రతి నిత్యం 15 వేల ప్రత్యేక దర్శనం టికెట్లను జారీ చేస్తామని ప్రకటించారు. అలాగే 1000 శ్రీవాణి టికెట్లను జారీ చేస్తామన్నారు. వైకుంఠ ద్వారాలు తెరిచే 10 రోజుల పాటు శ్రీవారి ఆలయంలో జరిగే అన్ని ఆర్జిత సేవలతో పాటు అన్ని ప్రత్యేక దర్శనాలు రద్దు చేస్తున్నట్లు తెలిపారు. మొదటి మూడు రోజులు 2.1 లక్షల మంది సామాన్య భక్తులకు వైకుంఠ ద్వారా దర్శనం



కల్పిస్తామన్నారు. 10 రోజుల్లో 8 లక్షల మంది భక్తులకు వైకుంఠ ద్వార దర్శనం కల్పిస్తామని తెలిపారు. డిసెంబర్ 2వ తేదీన లక్కీ డిప్‌లో దర్శన టోకెన్లు కేటాయింపు ఉంటుందన్నారు. నవంబర్ 27న అమరావతిలో శ్రీవారి ఆలయం రెండవ ప్రాకారం నిర్మాణానికి సీఎం చంద్రబాబు నాయుడు చేత శంఖుస్థాపన జరుగ నున్నట్లు తెలిపారు. పరకామణి కేసును నిష్పక్షపాతంగా విచారించే విధంగా బోర్డు తీర్మానం చేసిందని.. ఈ కేసుపై విచారణ జరిపించాలని ప్రభుత్వానికి ప్రతిపాదన చేయనున్నట్లు టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు పేర్కొన్నారు.

## ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్

### - ఘనంగా సర్దార్ @150 యూనిటీ మార్చ్" ర్యాలీ













**ఏలూరు, (రాజధాని వార్తలు):** ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ జిల్లా జాయింట్ కలెక్టర్ అభిషేక్ గౌడ్ అన్నారు. మై భారత్ (నెహ్రూ యువ కేంద్ర) ఏలురూ జిల్లా ఆధ్వర్యంలో మంగళవారం "సర్దార్ @150 యూనిటీ మార్చ్" ర్యాలీలో జిల్లా జాయింట్ కలెక్టర్ అభిషేక్ గౌడ్ పాల్గొన్నారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి సందర్భంగా రాష్ట్రీయ ఏక్తా దివాస్ (జాతీయ సమైక్య దినోత్సవం)లో భాగంగా ర్యాలీని ఏలూరు ఇండోర్ స్టేడియం నుండి పాత బస్టాండ్ వరకు పెద్ద ఎత్తున సాగింది. ఏలూరు జాయింట్ కలెక్టర్ జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ఏలూరు ఇండోర్ స్టేడియంనందు జరిగిన సమావేశంలో అతిధులు ప్రసంగించారు. ఈ సందర్భంగా ఏలూరు జిల్లా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ దేశ చరిత్రలో సర్దార్ వల్లభాయ్ పటేల్ పేరు స్వర్ణాక్షరాలతో లిఖించవచ్చని అన్నారు. వల్లభాయ్ పటేల్‌ను ఐరన్ మ్యాన్ ఆఫ్ ఇండియాగా కీర్తించడం జరిగిందని చెప్పారు. భారత స్వాతంత్ర్య సమరయోధుడిగానే కాకుండా, స్వాతంత్ర్యం అనంతరం దేశ ఐక్యతను సాధించిన మహానేతగా ఆయనకు చరిత్రలో ప్రత్యేక స్థానం ఉందన్నారు. మై భారత్ ఏలూరు జిల్లా యువ అధికారి సుంకర రాము మాట్లాడుతూ సర్దార్ వల్లభాయ్ పటేల్ కేవలం నాయకుడే కాదని, దేశ ఐక్యతకు చిహ్నం అన్నారు.

ధైర్యం, దేశభక్తికి ప్రతీక అని, ఆయన త్యాగం, కర్తవ్య నిబద్ధత, దృఢ సంకల్పం భారత యువతకు ప్రేరణ అన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ నక్క సూర్యచం ద్రరావు రాహుల్ జడ్పీ సీఈవో యువజన సర్వీసుల శాఖ సీఈవో ప్రభాకర్ మరియు ఇతర అధికారులు యువత ఎన్సిసి స్టూడెంట్స్ మరియు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## న్యూఢిల్లీలో కేంద్ర జల శక్తి మంత్రి సి ఆర్ పాటిల్ చేతుల మీదుగా జాతీయ స్థాయి అవార్డు అందుకున్న కలెక్టర్ హిమాన్షు శుక్ల

### - దేశ స్థాయిలో శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాకు ప్రత్యేక గుర్తింపు



**నెల్లూరు, (రాజధాని వార్తలు):** దేశ స్థాయిలో శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా ప్రత్యేక గుర్తింపు పొందింది. జల్ సంచయ్ జన్ భగిదారీ కార్యక్రమంలో భాగంగా వర్షపు నీటిని ఒడిసి పట్టి భూగర్భ జలాల పెంపుతో పాటు జల సంరక్షణలో జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల నేతృత్వంలో అధికారుల పనితీరుకు జాతీయ స్థాయిలో అవార్డు లభించింది. మంగళవారం న్యూఢిల్లీలో నిర్వహించిన కార్యక్రమంలో కేంద్ర జల శక్తి మంత్రి సిఆర్ పాటిల్ చేతుల మీదుగా జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల జాతీయ స్థాయి అవార్డు అందుకున్నారు. జిల్లా కలెక్టర్‌తో పాటు డ్వామా ప్రాజెక్ట్ డైరెక్టర్ గంగాభవాని కూడా అవార్డు స్వీకార కార్యక్రమంలో పాల్గొన్నారు.

**5502 జల సంరక్షణ పనులు సమర్థవంతంగా చేపట్టినందుకు జాతీయస్థాయిలో అవార్డు**

నీటి సంరక్షణ కార్యక్రమాల్లో విశిష్ట ప్రతిభ కనబర్చిన నెల్లూరు జిల్లాకు దేశ స్థాయిలో జల్ సంచయ్ జన్ భగీదారి 1.0 జాతీయ స్థాయి అవార్డు లభించింది. జిల్లా నీటి యాజమాన్య సంస్థ (డ్వామా) ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ పథకమైన జల్ సంచయ్ జన్ భగీదారీ కార్యక్రమాన్ని పక్కాగా అమలు చేసినందుకు, నీటి భద్రతతో కూడిన భవిష్యత్తు కోసం నీటి సంరక్షణ సమర్థవంతంగా అమలు చేసిన నేపథ్యంలో సౌత్ జోన్‌లో జిల్లాకు ఈ పురస్కారం లభించింది. 2024-25 ఆర్థిక సంవత్సరంలో నెల్లూరు జిల్లాలో ఉపాధి హామీ పథకం క్రింద ఫారం పాండ్లు 856.. ఇంకుడు గుంటలు 3,495... ఊట చెరువులు 112... చెక్ డ్యామ్లు 166.. డగౌట్ పాండ్లు.. వాటర్ హార్వెస్టింగ్ పాండ్లు 512... రూఫ్ టాప్ వాటర్ హార్వెస్టింగ్ నిర్మాణాలు 54...రింగ్ ట్రెంచులు 12.. సరిహద్దు కందకాలు 34.. నీటి నిల్వ కందకాలు 14.. చెరువుల పూడికతీత పనులు 247..మొత్తం 5,502 భూగర్భ జలాల రీఛార్జ్ పనులు చేపట్టడం ద్వారా ఈ అవార్డును సాధించారు. జల్ సంచయ్ జన్ భగీదారి అంటే ప్రభుత్వ యంత్రాంగం సమష్టిగా పనిచేసి ప్రతి నీటి చుక్కను సంరక్షించడం, భవిష్యత్తు తరాల కోసం నీటి భద్రతను కాపాడడానికి నీటి సంరక్షణలో ప్రజల భాగస్వామ్యంగా జరిగిన ఈ కార్యక్రమాల ద్వారా వర్షపు నీటి సంరక్షణ, భూగర్భ జలాల రీఛార్జ్, నీటి కొరత నివారణ, ప్రజల్లో నీటి ప్రాముఖ్యతపై అవగాహన పెంపొందించడం జరిగింది.

# జీతాల కోసం "మహాత్ముని" కి వినతి



**గజపతినగరం, (రాజధాని వార్తలు):** తమ పెండింగ్ జీతాలు కోసం నాలుగు రోజులుగా సమ్మె చేస్తున్న గజపతినగరం, పురిటిపెంట పంచాయతీ కార్మికులు సోమవారం మహాత్మా గాంధీ విగ్రహం వద్ద నిరసన తెలిపి అనంతరం వినతిపత్రం అందజేశారు. రెండు నెలల బకాయి జీతాలు వెంటనే చెల్లించాలని, జీతాలు చెల్లించే సద్బుద్ధిని అధికారులకు కల్పించాలని కోరారు. అలాగే పురిటిపెంటకు డంపింగ్ యార్డ్ కేటాయించాలని, కొత్తగా కార్మికులను వేసుకుంటే తమ కార్మిక కుటుంబాలకే మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని, చెత్త బళ్ళు, ట్రాక్టర్లకు వెంటనే మరమ్మత్తులు చేయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సి.ఐ.టి.యు జిల్లా ఉపాధ్యక్షులు వి.లక్ష్మి, నాగేశ్వరరావు, బి. కనక రాజు, బి. గోవింద, జి. కృష్ణ, ఎస్. కృష్ణ, డి.భాస్కరరావు, మహంకాళి, లక్ష్మి, యేసు, కోటి పాల్గొన్నారు.

**సమ్మె విరమణ**

పంచాయతీ కార్మికులు వినతి పత్రం అందజేసిన కొద్దిసేపటికే ఒక నెల జీతం అధికారులు చెల్లించారు. రెండో నెల జీతం ఈ నెల 20వ తేదీలోపు చెల్లిస్తామని అధికారుల హామీ ఇచ్చారని, ఈ మేరకు గజపతినగరం, పురిటిపెంట పంచాయతీ కార్మికులు సమ్మె విరమిస్తున్నట్లు సోమవారం మధ్యాహ్నం తెలిపారు.

# నారాయణ సిబిఎస్ఈ కళాశాలను సందర్శించిన జిఎం వేమిరెడ్డి



**నెల్లూరు, (రాజధాని వార్తలు):** నగరంలోని స్థానిక గోమతి నగర్ నందు గల నారాయణ సిబిఎస్ఈ కళాశాలను నారాయణ విద్యాసంస్థల జనరల్ మేనేజర్ వేమిరెడ్డి విజయభాస్కర్ రెడ్డి సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఈ విద్యా సంవత్సరం విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించి కళాశాలకు మంచి పేరు తేవాలని, సిబ్బందికి అధ్యాపకులకు సూచించారు. అలాగే విద్యార్థులకు మానసిక ఒత్తిడి తగ్గించేందుకు చదువుతోపాటు క్రీడా పోటీలు, స్కిల్ డెవలప్మెంట్, యోగ వంటి కార్యక్రమాలు నిర్వహించేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సుధీర్ సిబ్బంది అధ్యాపకులు పాల్గొన్నారు.

# మాజీ మున్సిపల్ చైర్మన్ తాళ్లపాక అనురాధ నిండు నూరేళ్లు వర్ధిల్లాలి : షేక్ కాలేషా



**నెల్లూరు, (రాజధాని వార్తలు):** మాజీ మున్సిపల్ చైర్మన్, తెలుగు దేశం పార్టీ సీనియర్ నాయకురాలు తాళ్లపాక అనురాధ నేడు జన్మదిన శుభ సందర్భంగా తెలుగుదేశం పార్టీ మైనార్టీ సీనియర్ నాయకులు షేక్ కాలేషా మర్యాదపూర్వకంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. తెలుగుదేశం పార్టీకి మంత్రి నారాయణకి ఆమె చేసిన సేవలు ఎనలేనివని వారు నిండు నూరేళ్లు సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఈ సందర్భంగా ఆ అల్లాహుతాలని కోరుకుంటున్నానని ఈ సందర్భంగా కాలేషా తెలియజేశారు.

# ప్రజలు సుభిక్షంగా ఉండాలి

## - మైపాడు గేట్ సెంటర్ లక్ష దీపోత్సవంలో వేమిరెడ్డి విజయభాస్కర్ రెడ్డి - ఘాట్‌లో దీపాలు వెలిగించి విశేష పూజలు



**నెల్లూరు, (రాజధాని వార్తలు):** మైపాడు గేట్ సెంటర్ నందుగల జఫర్ సాహెబ్ కాలవ ఘాట్ వద్ద జరిగిన కార్తీక మాస లక్ష దీపోత్సవ మహోత్సవానికి వేమిరెడ్డి విజయభాస్కర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా విబిఆర్ దీపాలను వెలిగించి హారతులు ఇచ్చి విశేష పూజలు నిర్వహించారు. ఆ పరమేశ్వరుని అనుగ్రహం, ఆశీస్సులతో ప్రజలు సుఖ సంతోషాలతో సుభిక్షంగా ఉండాలని వేమిరెడ్డి ఆకాంక్షించారు. అనంతరం అర్చక స్వాములు వేమిరెడ్డికి వేద ఆశీర్వచనాలు చేసి తీర్థ ప్రసాద వినియోగాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆనం వెంకటసుబ్బారెడ్డి (ఏసీ సుబ్బారెడ్డి), లెక్కల వెంక రెడ్డి, సంక్రాంతి కళ్యాణ్, కార్పొరేటర్ దామవరపు రాజశేఖర్, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ లితాళ్లపాక అనురాధ మాజీ నుడా చైర్మన్ ముక్కాలా ద్వారకానాథ్ శ్రీకాళహస్తి ట్రస్ట్ బోర్డు సభ్యురాలు కొమ్మరి విజయ, వేణుగోపాల్ పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# టీఎంవీ కండ్రిగలో ఈ-క్రాప్ నమోదుపై అవగాహన






**శ్రీకాళహస్తి, (రాజధాని వార్తలు):** శ్రీకాళహస్తి రూరల్ మండలంలోని టీఎంవీ కండ్రిగ రైతు సేవా కేంద్రంలో ఈ-క్రాప్ నమోదు గురించి అవగాహన కార్యక్రమం గ్రామ అగ్రికల్చర్ అసిస్టెం ట్ ఎం.భాస్కర్ నాయక్ ఆధ్వర్యంలో సోమవారం ఉదయం నిర్వహించారు. ఈ సందర్భంగా భాస్కర్ నాయక్ మాట్లాడుతూ ఈ క్రాప్ నమోదు వల్ల ప్రభుత్వం ఇచ్చే రాయితీలు, బ్యాంకు రుణాలు, రైతు గిట్టుబాటు ధర మరియు ధాన్యం కొనుగోలు సమయంలో ఉపయోగపడుతుంది అని, పై తెలిపిన గ్రామాల రైతులు పేర్లు రైతు సేవా కేంద్రంలో నోటీసు బోర్డును ప్రదర్శిం చామని తెలిపారు. అందులో ఏదేని పేర్లు, విస్తీర్ణం, ఆధార్ నెంబర్ వంటి తప్పిదాలు ఉంటే వచ్చే నెల 17 వరకు అవకాశం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ దోరయ్ రాజ్ రెడ్డి, మాజీ సర్పంచ్ సోయిండి. ఈశ్వర్ రెడ్డి, పెనుబాకు కృష్ణమనయుడు, ముని శంకర్ రెడ్డి, లీలయ్య, పానగల్, పెనుబాక, అరవకోత్తూరు, టీఎంవీ కండ్రిగ, చుక్కల నిడిగల్లు గ్రామ రైతులు పాల్గొన్నారు.

# డిజిటల్ హెల్త్ సేవలను సద్వినియోగం చేసుకోవాలి

## - వీఎస్‌యూ వీసీ ఆచార్య అల్లం శ్రీనివాసరావు







**నెల్లూరు, (రాజధాని వార్తలు):** ప్రభుత్వం అందిస్తున్న డిజిటల్ హెల్త్ సేవలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని విక్రమ సింహపురి విశ్వవిద్యాలయం వైస్-ఛాన్సలర్ ఆచార్య అల్లం శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. నెల్లూరులోని విక్రమ సింహపురి విశ్వవిద్యాలయం సోషల్ వర్క్ విభాగం ఆధ్వర్యంలో ప్రధాన్ మంత్రి ఉచ్చతర్ శిఖ్శ అభియాన్ సహకారంతో "ఆయుష్మాన్ భారత్ హెల్త్ అకౌంట్"పై ప్రత్యేక అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన వీసీ ఆచార్య అల్లం శ్రీనివాసరావు మాట్లాడుతూ, సమాజంలో ఆరోగ్య అవగాహన పెంపొందించడానికి ఇటువంటి కార్యక్రమాలు ఎంతగానో దోహదపడతాయన్నారు. ముఖ్యంగా 'ఆభా' అకౌంట్ ద్వారా వైద్య సేవలు మరింత పారదర్శకంగా, సులభంగా సామాన్యులకు అందుబాటులోకి వస్తాయని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో ప్రధాన వక్తగా పాల్గొన్న ఏసిఎస్ఆర్ గవర్నమెంట్ మెడికల్ కాలేజ్ & హాస్పిటల్ నోడల్ అధికారి డా. పి.వి. సుశీల్ కుమార్ మాట్లాడుతూ ఆభా అకౌంట్ ప్రయోజనాలు, నమోదు విధానం, డిజిటల్ ఆరోగ్య హక్కులపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. దేశవ్యాప్తంగా ఆరోగ్య సేవలను ఒకే డిజిటల్ ప్లాట్‌ఫారమ్‌లో ఏకీకృతం చేయడం ద్వారా చికిత్స ప్రక్రియ వేగవంతం అవుతుందని, అత్యవసర పరిస్థితుల్లో రోగి ఆరోగ్య చరిత్రను వెంటనే యాక్సెస్ చేయడం ద్వారా ప్రాణరక్షణ మరింత సమర్థవంతంగా సాధ్యమవుతుందని వివరించారు. గౌరవ అతిథిగా పాల్గొన్న వర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ కె.సునీత మాట్లాడుతూ.. విద్యార్థులు ఆరోగ్య సేవల డిజిటలైజేషన్‌పై అవగాహన పెంపొందించుకుని, ఈ విషయాన్ని తమ కుటుంబాలకు, సమాజానికి కూడా చేరవేయాలని సూచించారు. జాతీయ ఆరోగ్య కార్యక్రమాలు ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడంలో కీలకపాత్ర పోషిస్తున్నాయని తెలిపారు. అలాగే కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య సిహెచ్ విజయ మాట్లాడుతూ డిజిటల్ హెల్త్ సర్వీసెస్ వినియోగం భవిష్యత్తులో ఆరోగ్య రంగానికి మార్గదర్శకంగా నిలుస్తుందన్నారు. నేటి తరం విద్యార్థులు ఆరోగ్య సురక్షితతతో పాటు డిజిటల్ అవగాహన కలిగి ఉండటం తప్పనిసరి అని ఆమె అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో ఆర్గనైజింగ్ సెక్రటరీ మరియు కోఆర్డినేటర్ డాక్టర్ ఆర్.మధుమతి, డాక్టర్ బి.వి.సుబ్బారెడ్డి, సోషల్ వర్క్ విభాగం అధ్యాపకులు, విద్యార్థులు, బోధనేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పలు సమస్యల పరిష్కారం కోసం సుదూర ప్రాంతాల నుండి వచ్చే అర్జీదారుల సమస్యలకు నాణ్యమైన పరిష్కారం చూపాలి : కలెక్టర్ హిమాన్షు శుక్ల










**నెల్లూరు, (రాజధాని వార్తలు):** కలెక్టరేట్లోని తిక్కన ప్రాంగణంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లతో పాటు జాయింట్ కలెక్టర్ మొగిలి వెంకటేశ్వర్లు, డిఆర్‌వో విజయ కుమార్, జిల్లా పంచాయతీ అధికారి శ్రీధర్‌రెడ్డి, డి ఆర్ డి ఏ పీడీ ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల మాట్లాడుతూ ఫిర్యాదుదారుల విజ్ఞప్తులను సంబంధిత అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ చేసి అర్జీదారుడు సంతృప్తి చెందేలా నిర్ణీత గడువులోపు అర్జీలను పరిష్కరించాలన్నారు. ప్రధానంగా భూసమస్యలు, ఇతర రెవెన్యూ అంశాలకు సంబంధించి అర్జీలు ఎక్కువగా వస్తున్నాయని వాటిని పరిష్కరించే దిశగా అధికారులు ప్రత్యేక శ్రద్ధపెట్టాలన్నారు.

పరిష్కరించలేని సమస్యను ఎందుకు పరిష్కరిం చలేకపోతున్నారో అర్జీదారులకు సవివరంగా వివరించాలన్నారు. కార్యక్రమం సజావుగా సాగేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. వీటిలో సహాయకులతో కూడిన అర్జీ స్వీకరణ కౌంటర్లు, రిసెప్షన్ సదుపాయం, జిల్లా మరియు మండల స్థాయి అధికారుల హాజరు, వికలాంగులకు ప్రత్యేక సదుపాయాలు, తాగునీటి సౌకర్యం, అర్జీల పర్యవేక్షణ, ప్రత్యేక క్యూ లైన్లు తదితర ఏర్పాట్లు చేయడంతోపాటు షామియానాలు వేసి నీడను కల్పించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# పేద విద్యార్థుల విద్యను బూడిద పాలు చేస్తున్న కూటమి ప్రభుత్వం



**పెళ్లకూరు, (రాజధాని వార్తలు):** పేద ప్రజలకు వైద్య విద్యను అభ్యసించి, వైద్య సేవలు అందించాలనుకుంటున్న పేద విద్యార్థుల స్వప్నాన్ని రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం పేద విద్యార్థులను బూడిదపలు చేస్తోంది అని కళాకారుల అధ్యక్షులు అట్ల కృష్ణయ్య అన్నారు. ప్రభుత్వ వైద్య కళాశాలలను ప్రైవేటీకరించేందుకు కూటమి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంపై వైయస్ఆర్‌సీపీ అధినేత వైయస్ జగన్ మోహన్ రెడ్డి ప్రజా ఉద్యమానికి పిలుపునిచ్చారు. సూళ్లూరు పేట నియోజకవర్గ వైసీపీ ఇంచార్జ్ కిలివేటి సంజీవయ్య, వైసీపీ రాష్ట్ర కార్యదర్శి కామిరెడ్డి సత్యనారాయణ రెడ్డి ఆదేశాలు మేరకు, మండల కన్వీనర్ ఒబ్బు వెంకటరత్నం సూచనల మేరకు పునబాక గ్రామపంచాయతీలో కళాకారుల అధ్యక్షులు అట్ల కృష్ణయ్య ఆధ్వర్యంలో కోటి సంతకాల సేకరణ ప్రారంభించారు. గ్రామంలోని యువతకు వివరిస్తూ సంతకాలు సేకరించారు. ఈ సందర్భంగా కిష్టయ్య మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి పరిపాలన మోసపూరి తంగా సాగుతుందన్నారు. అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలకు పంగనామాలు పెట్టారని ఆరోపించారు. గతంలో అప్పటి ముఖ్య మంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రత్యేకంగా కేంద్రంతో పోరాడి 17 మెడికల్ కళాశాలను తీసుకువస్తే, వాటిని కుట్ర పూర్వకంగా ప్రవేట్ వ్యక్తులకు అప్పగించేందుకు పన్నాగం పడుతున్నారని విమర్శిం చారు. పేద విద్యార్థులను వైద్య విద్యకు దూరం చేసేందుకు తెగ బడుతున్నారని మండిపడ్డారు. వైసీపీ అధినేత జగన్మోహన్ రెడ్డి గతంలో విద్య వ్యవస్థలు అనేక మార్పులు తీసుకొచ్చారన్నారు. ఫీజు రీయింబర్స్మెంట్, నాడు నేడుతో పాఠశాల రూపురేఖలు మార్చారని తెలిపారు.

# టీడీపీ ఒకటవ వార్డు అధ్యక్ష కార్యదర్శులుగా తమ్మిన సూరిబాబు దండి వెంకటేష్





**తగరపువలస, (రాజధాని వార్తలు):** జీవిఎంసీ 1వ వార్డు తెలుగు దేశం పార్టీ అధ్యక్షులుగా సీనియర్ నాయకులు తమ్మిన సూరిబాబు నియమితులయ్యారు. ఈ సందర్భంగా సింహాచలంలోని శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామి వారి దేవస్థానం పరిధిలో నియోజక వర్గం శాసన సభ్యులు గంటా శ్రీనివాసరావు నూతన కార్యవర్గం చేత ప్రమాణ స్వీకారం చేయించారు. ప్రధాన కార్యదర్శిగా దండి వెంకటేష్, ఉపాధ్యక్షులుగా దొంతల పైడిరాజు, కార్య నిర్వాహక కార్యదర్శులుగా సరగడ నరసింగరావు, ఎర్ణింటి వెంకట రావు, తమ్మిన సూర్య ప్రకాశరావు, కార్యదర్శులుగా కోనూరు రాంబాబు, గిడుతూరి శ్రీను, రీసు రమణ, కుమిలి తిరుపతిరావులు నియమితులయ్యారు. ఈ సందర్భంగా అధ్యక్షులు తమ్మిన సూరిబాబు మాట్లాడుతూ వార్డులో టీడీపీ బలోపేతానికి కృషి చేస్తానని, చిత్తశుద్ధితో పనిచేసి పార్టీ వార్డు అభివృద్ధికి సహకరిస్తానని అన్నారు. అధ్యక్ష భాద్యతలు అప్పగించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావులకు ఈ సందర్భంగా ఆయన ప్రత్యేకంగా ధన్యవాదములు తెలియచేసారు.

# అయ్యప్ప స్వామి పడి పూజలో ప్రదీప్ నాయుడు, సిరమ్మ



**భీమునిపట్నం, (రాజధాని వార్తలు):** విజయనగరం ఐస్ ఫ్యాక్టరీ జంక్షన్‌లోని నిర్వహిస్తున్న అయ్యప్ప స్వామి పడి పూజలో ఉమ్మడి విజయనగరం జిల్లా పరిషత్ చైర్ పర్సన్, వైయస్సార్ సీపీ జిల్లా అధ్యక్షులు మరియు భీమిలి నియోజకవర్గం సమన్వయ కర్త మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను) అల్లుడు ప్రదీప్ నాయుడు, కుమార్తె చిన్న శ్రీను సోల్జర్స్ అధ్యక్షురాలు సిరమ్మ పాల్గొని అయ్యప్ప స్వామికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అక్కడ తాము స్వయంగా ఏర్పాటు చేసిన అన్న ప్రసాదం కార్య కార్యక్రమంలో పాల్గొని అయ్యప్ప స్వామి భక్తులకు ప్రసాదం వితరణ గావించారు. ఈ కార్యక్రమంలో ఒమ్మిశ్రీను, లాయర్ అంజనీ కుమార్, చిన్న శ్రీను సోల్జర్స్ ఉపాధ్యక్షుడు తోట వాసు, చిన్న శ్రీను సోల్జర్స్ సభ్యులు, తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# శంభో... శంకర ...హర హర మహాదేవ



**గజపతినగరం, (రాజధాని వార్తలు):** కార్తీక మాసం ఆఖరి సోమ వారం కావడంతో సోమవారం మండలంలోని శివాలయాలు, పలు దేవాలయాలు శివనామస్మరణతో మారు మ్రోగాయి. గజపతినగరం దేవాలయాల సముదాయంలో గల శివాలయం, అలాగే వెంకటాపురంలోని అభయ ఆంజనేయ ఆలయంలో గల మరకత శివలింగానికి సహస్ర లింగార్చన చేసి భక్తులు తమ స్వహస్తాలతో సహస్ర దీపలంకరణ చేశారు. అభయాంజనేయ ఆలయం ఎదుట శివలింగ ఆకారం చుట్టూ దీపాలంకరణ చేశారు. భక్తులు భక్తిశ్రద్ధలతో దర్శనం చేసుకోగా పూజారి రాంబాబు భక్తులకు తీర్ధ ప్రసాదాలు అందజేశారు. అలాగే సంతతోటలో గల శివాలయం భక్తులతో కిటకిటలాడాయి.

# సమస్యలు పరిష్కారం చేయాలని కోరుతూ కె.వి.పి.ఎస్, వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో కలెక్టరేట్ ముందు ధర్నా



**అమలాపురం, (రాజధాని వార్తలు):** సమస్యలు పరిష్కారం చేయాలని కోరుతూ కెవిపిఎస్, వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో కలెక్టరేట్ ముందు ధర్నా నిర్వహించడం జరిగింది. ధర్నానంతరం కలెక్టర్ గ్రీవెన్స్‌లో వివిధ సమస్యలపై గ్రీవెన్స్ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కారెం వెంకటేశ్వరరావు, కెపిఎస్ జిల్లా కన్వీనర్ శెట్టిబత్తుల తులసిరావు మాట్లాడుతూ అల్లవరం మండలం గోడిలంక గ్రామ పంచాయతీలో గత కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో సుమారు 70 మంది పేదలు హౌసింగ్ రుణాలు తీసుకోకుండానే మంజూరు చేసినట్లు లెక్కల్లో చూపించి అవినీతికి పాల్పడ్డారని ఇది రైట్ ఇన్ఫర్మేషన్ ఆక్ట్ ప్రకారం తీసుకున్నామని ఇప్పుడు గ్రామంలో కొంతమంది దళితులు ఇల్లు నిర్మాణం కోసం అప్లికేషన్స్ పెడుతుంటే ఈపాటికే మీరు రుణాలు పొందారనివారి అప్లికేషన్ తిరస్కరించబడ్డాయని దీనిపై విచారణ చేసి అర్హులకు పేదలకు హౌసింగ్ రుణాలు మంజూరు చేయాలని కలెక్టర్ గ్రీవెన్స్ ఇవ్వడం జరిగిందన్నారు. అలాగే ఇదే గ్రామంలో అక్రమ ఆక్వా చెరువుల వల్ల తీవ్రంగా గాలి, నీరు వాతావరణం కలుషితం అవుతుందని అనుమతులు లేని ఆక్వా చెరువులు పై చర్యలు తీసుకోవాలని గ్రీవెన్స్ ఇవ్వడం జరిగిందన్నారు. అలాగే సరిగట్లపల్లి గ్రామం పరిధిలో ఇరిగేషన్ కాలువపై నివాసం ఉండేందుకు తాత్కాలిక నివాసాన్ని సాధనల రత్నకుమారి అనే దళిత మహిళా ఏర్పాటు చేసుకున్నా నేపథ్యంలో ఇరిగేషన్ అధికారులు చాలా దురుసుగా ప్రవర్తించి తత్కాలిక నివాసాన్ని పూర్తిగా ధ్వంసం చేశారని ఆమెకు న్యాయం చేయాలని కోరుతూ గ్రీవెన్స్ ఇచ్చామని కోట్ల రూపాయలు విలువ చేసే భూములను భూస్వాములు దోచుకుంటున్నారని వారిపై ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని తాత్కాలిక నివాసాలు ఏర్పాటు చేసుకునే వారిపై అధికారులు దురుసుగా ప్రవర్తించడం వేధింపులకు గురి చేయబడును సరైనది కాదని ఈ సందర్భంగా వారు అన్నారు. అలాగే ముమ్మిడివరం గ్రామ పంచాయతీ పరిధిలో మహిపాల చెరువు ప్రాంతంలో కోటుం రోహిణి అనే ఆమె చిన్న బండి కొట్టు పెట్టుకుని కుటుంబాన్ని పోషించుకుంటుందని దీనిపై స్థానిక కౌన్సిలర్ మరియు మున్సిపల్ అధికారులు అభ్యంతరాలు, వేధింపులకు గురి చేస్తూ దాని తొలగించాలని నోటీసులు ఇస్తూ వేధింపులు గురి చేస్తున్నారని ఇదే నగర పంచాయతీ పరిధిలో పరిధిలో అక్రమ నిర్మాణాలు చాలా ఉన్నాయని భూస్వాములు, పెట్టుబడిదారులు మీద ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదని దళిత మహిళ చిన్న షాపు ఏర్పాటు చేసుకుంటే అక్రమంగా తొలగించాలని ప్రయత్నం చేస్తున్నారని ఇది ఆగాలని లేనిపక్షంలో బాధితురాలుకు అండగా నిలబడతామని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ సమస్యలపై కలెక్టర్ గ్రీవెన్స్‌లో వినతి పత్రాలు ఇచ్చామని ప్రభుత్వ స్పందించి బాధితులకు న్యాయం చేయాలని లేని పక్షంలో పోరాటాన్ని మరింత ఉదృతం చేస్తామని ఈ సందర్భంగా వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బొమ్మి శ్రీనివాసరావు, పోతుల వెంకటేష్, నాగబతుల బాలయోగి, సవరపు చిరంజీవి, కమల, విజయలక్ష్మి, ఎన్.శ్రీనివాసరావు, కోటుం రమేష్, పి.శ్రీధర్, సాధానాల బాబురావు, రాజు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి రైతు కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలి

**- గత ఏడాది కన్నా ఈ ఏడాది ఎక్కువ ధరకు కొంటున్నాం - ఈ ఏడాది లక్ష్యం 4 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ కేంద్రాన్ని ప్రారంభించిన మంత్రి కొండపల్లి**







**విజయనగరం, (రాజధాని వార్తలు):** ప్రతి రైతు తన పంటను కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ తెలిపారు. ఆదివారం గజపతినగరం లో మంత్రి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గత ఏడాది 3 లక్షల 34 వేలు టన్నులు కొనుగోలు చేసామని, ఈ ఏడాది 4 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేయుటకు లక్ష్యంగా నిర్ణయించడం జరిగిందని తెలిపారు. కనీస మద్దతు ధర క్వింటాకు కామన్ వెరైటీ రూ.2369/- గ్రేడ్ ఏ రూ. 2389 లుగా ఉంటుందని, ఇది గత ఏడాది కంటే 69 రుపాయలు ఎక్కువని తెలిపారు. ధాన్యం సేకరణకు జిల్లాలో 382 కొనుగోలు కేంద్రాలను, 261 క్లస్టర్లను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ప్రతి రైతుసేవా కేంద్రంలో సేకరణకు అవసరమగు సామగ్రిని సిద్ధం చేయడం జరిగిందన్నారు. అలాగే గోనె సంచులు, వాహనాలను సిద్ధం చేయడం జరిగిందని, ఈ వాహనాలన్నీ జి.పి.ఎస్ పద్ధతిలో పని చేస్తాయని అన్నారు. 159 మిల్లులను గుర్తించడం జరిగిందని, వాటి సామర్ధ్యాన్ని బట్టి ధాన్యం సిద్ధం చేయవలసి ఉంటుందని తెలిపారు. ఈ ఏడాది ఆర్.ఎస్.కేలలో ఉండే తేమ యంత్రాలనే మిల్లుల వద్ద కూడా ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. చెల్లింపులు 48 గంటల్లోనే పూర్తయ్యేలా చర్యలు తీసుకున్నామని అన్నారు. జిల్లా స్థాయిలో 89789 75284 కాంట్రోల్ రూం ఏర్పాటు చేయడమైనదని, మండల స్థాయిలో కంట్రోల్ రూమ్‌లను ఏర్పాటు చేసామని తెలిపారు. అలాగే సేకరణపై 1967 టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేయడం జరిగిందని, ఏ ఒక్క రైతుకు నష్టం జరగకుండా సేకరణ చేయడం జరుగుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి పడాల అరుణ, జనసేన ఇంచార్జ్ సురేష్, ఏ.ఎం.సి చైర్మన్ పివి గోపాల్ రాజు, డి.ఆర్.ఓ శ్రీనివాస మూర్తి, పౌర పౌర సరఫరాల శాఖ జిల్లా మేనేజర్ బి.శాంతి, జిల్లా పౌర సరఫరాల అధికారి మురళీ, డి.సి.ఓ రమేష్, జిల్లా వ్యవసాయ అధికారి తారక రామారావు, మార్కెట్ డి.ఎం.వెంకటేశ్వరరావు, తహసిల్దార్లు, ఎం.పి.డి.ఓలు, డి.టి లు, వి.ఆర్.ఓలు, వి.ఆర్.ఏ లు, పాక్స్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# అమలాపురం నియోజకవర్గంలో కోటి సంతకాల సేకరణ, రచ్చబండ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా అధ్యక్షులు :చిర్ల జగ్గిరెడ్డి

**- హిందూపురం వైసిపి ఆఫీస్ మీద జరిగిన దాడిపై కళ్లకు గంతలు కట్టుకుని నిరసన తెలియజేసిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలు - రెడ్ బుక్ రాజ్యాంగం నశించాలి అంటూ నినాదాలు చేసిన వైసిపి నాయకులు**






**అమలాపురం, (రాజధాని వార్తలు):** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం రూరల్ మండలం కామనగరువు గ్రామంలో ఈరోజు అమలాపురం నియోజకవర్గ కో ఆర్డినేటర్ పినిపే శ్రీకాంత్, పిఎసి సభ్యులు, పార్లమెంట్ కోఆర్డినేటర్ పినిపే విశ్వరూప్ ఆధ్వర్యంలో మెడికల్ కాలేజీ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ, రచ్చబండకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా అధ్యక్షులు చిర్ల జగ్గిరెడ్డి కార్యక్రమం అనంతరం అనంతపురం జిల్లా హిందూపురం నియోజకవర్గంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంపై జరిగిన దాడిని ఖండిస్తూ కళ్ళకు గంతలు కట్టుకుని నిరసన తెలియజేసిన ముఖ్య నాయకులు. ఈ కార్యక్రమంలో అమలాపురం పరిశీలకులు, రాష్ట్ర కార్యదర్శి కర్రి పాపారాయుడు, రాష్ట్ర రైతు విభాగం ప్రెసిడెంట్ జిన్నూరి బాబి, పి గన్నవరం కోఆర్డినేటర్ గన్నవరపు శ్రీనివాసరావు, రాష్ట్ర కార్యదర్శులు చెల్లిబోయిన శ్రీనివాసరావు, ఒంటెద్దు వెంకన్న నాయుడు, కర్రి నాగిరెడ్డి, మాజీ అముడా చైర్మన్ గొల్లపల్లి డేవిడ్ రాజ్, జడ్పిటిసిలు, ఎంపీపీలు, ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పిటిషన్‌లు సంతృప్తికరంగా పరిష్కరించబడాలి

**- ప్రీ ఆడిట్ ఖచ్చితంగా జరగాలి - మండల ప్రత్యేకాధికారులు వారానికి 4 సచివాలయాలు సందర్శించాలి : కలెక్టర్ ఎస్.రాం సుందర్ రెడ్డి**





**విజయనగరం, (రాజధాని వార్తలు):** అర్జీదారు సమస్యను పూర్తిగా అర్ధం చేసుకోవాలని, వారు చెప్పే విషయాన్ని ఓపిగ్గా వినాలని అప్పుడే వారికి సంతృప్తి కలుగుతుందని జిల్లా కలెక్టర్ ఎస్.రాం సుందర్ రెడ్డి తెలిపారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో పిజిఆర్ఎస్ వినతులపై కలెక్టర్ సమీక్షించారు. వినతులపై స్వయంగా సంబంధిత అధికారే ఎండార్స్మెంట్ వేయాలని, క్రింది స్థాయి అధికారులకు అప్పజెప్పకూడదని తెలిపారు.ప్రీ ఆడిట్ లో ప్రవర్తనాపరమైన లోపాలు, పద్ధతిని అనుసరించే విధానం పై కలెక్టరేట్ కాల్ సెంటర్ నుండి ఆడిట్ టీమ్ అర్జీదారులతో మాట్లాడి ఫోన్ ద్వారా తెలుకోవడం జరుగుతోందని, వారు చెప్పిన విషయాల్ని వాస్తవంగా నమోదు చేయాలని తెలిపారు. అసంతృప్తి శాతం ఎక్కువగా ఉన్న మండలాల తహశీల్దార్ల వద్ద నున్న అర్జీలను మండల ప్రత్యేకాధికారులు సమీక్షించి నివేదిక ఇవ్వాలని కలెక్టర్ ఆదేశించారు.

సచివాలయ ఉద్యోగులు సచివాలయాల్లో ఉండటం లేదని దీనిపై ఇన్స్పెక్ట్ చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో డి.ఆర్.ఓ శ్రీనివాస మూర్తి, డిప్యూటీ కలెక్టర్ మురళి, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# సంపాదకీయం

## చైనా చెప్పే డిజిటల్ పాఠాలు


విశాఖపట్నంలో గూగుల్ ఏఐ హబ్ నెలకొల్పనున్న నేపథ్యంలో సహజంగానే ఈ విషయంలో చైనా అనుభవం ప్రస్తావనకు వస్తుంది. డిజిటల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌లో అభివృద్ధి సాధిస్తేనే అమెరికాతో పోటీలో నిలువగలనని చైనా చాలా ముందుగానే గ్రహించింది. తమ ఆర్థిక వ్యవస్థను "మధ్య-ఆదాయ ఉచ్చు" నుంచి బయటపడేసి, యావత్ ప్రపంచానికి చౌక సరుకులను ఉత్పత్తిచేసే "ప్రపంచ కర్మాగారం" అనే పేరును పోగొట్టుకుని, అత్యున్నత సాంకేతికత, మేధో సంపత్తులను సృష్టించే సంపన్న దేశం స్థాయికి చేరవలసిన అవసరాన్ని చైనా గుర్తించింది. మిగిలిన ప్రపంచం ఇటీవల ట్రంప్ విధించిన సుంకాలతోను, అమెరికా రక్షిత ఆర్థిక విధానాలతోను మేల్కొన్నదిగానీ, చైనా అంతకంటే ముందే అప్రమత్తమయ్యింది. అప్రతిహత సాంకేతికతతో ప్రపంచ దేశాలపైన అమెరికా చెలాయిస్తున్న ఆధిపత్యం గురించి 2013లో ఎడ్వర్డ్ స్నోడెన్ వెల్లడించిన విషయాలను చైనా గుర్తించి జాగ్రత్తపడింది. 2017లో అమెరికా ఎగుమతి చట్టాల ఉల్లంఘనకు సంబంధించిన పరిష్కార ఒప్పందాన్ని పాటించడంలో ప్రముఖ చైనీస్ కంపెనీ ZTE విఫలమైందని ఆరోపిస్తూ అమెరికా వాణిజ్యశాఖ ఈ కంపెనీపై ఆంక్షలు విధించింది. ఆ తరువాత ప్రపంచ నెట్‌వర్క్ పరికరాల తయారీదారులలో అతిపెద్దది, 5జీ సాంకేతికతలోను, సెల్‌ఫోన్ల తయారీలోను అగ్రగామిగా ఉన్న హువావేతో పాటు అనేక ఇతర చైనీస్ కంపెనీలు 'ఎంటిటీ లిస్ట్'లో ఉన్నాయని 2019మే నెలలో అప్పటి అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించాడు. ఈ జాబితాలో ఉన్న కంపెనీలు అమెరికాలో పనిచేసే ఏ సంస్థతోనూ వ్యాపారం చేయలేవు. దీని ప్రకారమే హువావేకు అకస్మాత్తుగా గూగుల్, క్వాల్కామ్, ఇంటెల్ వంటి అమెరికన్ కంపెనీలతో సంబంధాలు తెగిపోయాయి. హువావే సెల్‌ఫోన్లకు ఆండ్రాయిడ్ సాఫ్ట్‌వేర్‌ను ఉపయోగించటం కూడా వీలు కాకుండా పోయింది. ఇదంతా జరగడానికి చాలా ముందుగానే 2015లో 'మేడ్ ఇన్ చైనా-2025 ఇనిషియేటివ్' పేరుతో చైనా కొన్ని లక్ష్యాలను ప్రకటించింది. వీటిలో ముఖ్యమైనవి- తదుపరి తరం ఇన్ఫర్మేషన్, కమ్యూనికేషన్ టెక్నాలజీ (ఐసిటి) అభివృద్ధిలో సెమీ కండక్టర్ల తయారీబీ 5జీ అభివృద్ధిబీ ఏఐలో అగ్రగాముల జాబితాలో చేరటం... మొదలైనవి. 2025 నాటికి 70 శాతం స్వయం సమృద్ధిని సాధించాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఈ లక్ష్యాల దిశగా ప్రయివేటు రంగాన్ని, విశ్వవిద్యాలయాలను, పరిశోధనాశాలలను సమన్వయం చేసే పక్కా ప్రణాళికను, దాని అమలు వ్యూహాన్ని చైనా రూపొందించింది. ముందుగా వందల బిలియన్ డాలర్ల విలువైన నిధులను సిద్ధం చేసింది. ఈ నిధులతో దేశీయ ప్రయివేటు కంపెనీలకు సబ్సిడీలు, ఈక్విటీ పెట్టుబడులు, తక్కువ వడ్డీ రుణాలు, పన్ను మినహాయింపులు, భూముల కేటాయింపులు జరిగేలా చూసింది. ఈ కంపెనీలు అభివృద్ధి చేసే సాంకేతికలు అంతర్జాతీయ ప్రమాణాలకు ధీటుగా ఉండేలా చూడడానికి 'చైనా స్టాండర్డ్స్-2035' ప్రణాళికను ప్రకటించింది. విదేశీ కంపెనీలపై ఆధారపడటానికి బదులు దేశీయ ప్రయివేటు కంపెనీలను దిగ్గజాలుగా మార్చేందుకు ప్రయత్నించటం వల్ల చైనాలో పారిశ్రామిక అనుకూల వాతావరణం ఏర్పడింది. టెలికమ్యూనికేషన్ పరికరాలలో హువావే, ఖుజు%బీ సెమీకండక్టర్ తయారీలో %ూవీ×జ, చీూచీణ%బీ ఫ్లాష్ మెమొరీలో యాంగ్జీ మెమొరీ టెక్నాలజీస్‌బీ డేటా సెంటర్లు, క్లౌడ్ కంప్యూటింగ్, ఏఐ, డిజిటల్ సేవలలో బైడు, అలీబాబా, టెన్సెంట్ వంటి ప్రయివేటురంగ కంపెనీలు తమతమ క్షేత్రాలలో ప్రపంచ స్థాయి సాంకేతికతలను సాధించటానికి ప్రయత్నిస్తున్నాయి. ఇందుకోసం ప్రభుత్వం ఒక సురక్షిత దేశీయ మార్కెట్‌ను సృష్టించింది. ఇక్కడ ఈ కంపెనీలు ప్రపంచవ్యాప్తంగా పోటీపడటానికి ముందు తగినంతగా వృద్ధి చెందుతాయి, ఆవిష్కరణలు చేస్తాయి. మరోవైపు తమ కంపెనీలు మేధో సంపత్తిని సముపార్జించటం పైన కూడా చైనా దృష్టిపెట్టింది. విదేశీ కంపెనీలు విస్తారమైన చైనీస్ మార్కెట్‌ను ఉపయోగించుకోవడానికి ఒక షరతుగా వారు చైనీస్ భాగస్వాములతో జాయింట్ వెంచర్‌లను ఏర్పరచుకోవాలి, మేధో సంపత్తిని బదిలీ చేయాలి. అలాగే సైన్స్, టెక్నాలజీ, ఇంజనీరింగ్, మేథమేటిక్స్ విద్యపైన భారీగా చేస్తున్న వ్యయం వల్ల ఏటా ప్రపంచంలోనే అత్యధిక సంఖ్యలో ఇంజనీరింగ్, కంప్యూటర్ సైన్స్ గ్రాడ్యుయేట్‌లను చైనా ఉత్పత్తి చేస్తున్నది. సాంకేతికతలో అభివృద్ధి చెందిన దేశాలతో అంతరాలను వేగంగా తగ్గించటానికి విభిన్న సాంకేతికలపై పట్టున్న అనేక ఐరోపా, ఇజ్రాయెలీ కంపెనీలను చైనీస్ కంపెనీలు కొనుగోలు చేశాయి. ఇలా కొనుగోలు చేసిన సాంకేతికలను, బైడు, హువావే వంటి దేశీయ కంపెనీలు అభివృద్ధి చేసిన వాణిజ్య ఏఐ, సెమీ కండక్టర్లు, క్వాంటం కంప్యూటింగ్ సాంకేతికలను చైనా తన రక్షణ పరిశ్రమలలో వినియోగిస్తుంది. పరిశోధన, నిధులు, ప్రతిభను సైనిక, పౌర రంగాలు పరస్పరం పంచుకుంటాయి. అలా రెండింటిలోనూ ఆవిష్కరణలను వేగవంతం చేస్తారు. అంతేకాకుండా చైనా నిర్మించిన బలమైన ఇంటర్నెట్ వ్యవస్థలో గూగుల్, ఫేస్‌బుక్, అమెజాన్‌లకు ప్రత్యామ్నాయంగా బైడు, విచాట్, అలీబాబా ఆవిర్భవించాయి. ఈ దేశీయ కంపెనీలు అంతర్జాతీయ కంపెనీలుగా ఎదగడానికి, స్వదేశంలో ఆధిపత్యం చెలాయించడానికి కావలసిన రక్షణలతోపాటు నిధులను అందించి ప్రభుత్వమే వాటికి మార్గాన్ని సుగమం చేసింది. అంతేగాక కోట్లాది వినియోగదారులకు సేవలందించడం ద్వారా ఇ-కామర్స్, మొబైల్ చెల్లింపులు, ఏఐ అప్లికేషన్‌లకు అసమానమైన పరీక్షా క్షేత్రాన్ని చైనా ప్రభుత్వం అందించటంతో అభివృద్ధి వేగవంతమైంది.

# గూడూరు మున్సిపాలిటీ అభివృద్ధికి అహర్నిశలు కృషి

**- ఎమ్మెల్యే డాక్టర్ పాశిం సునీల్ కుమార్ - 70 లక్షల రూపాయలతో గూడూరు సెంట్రల్ లైటింగ్ నిర్మాణం - ప్రారంభోత్సవంలో పాల్గొన్న తుడా చైర్మెన్ దివాకర్ రెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ పాశిం సునీల్ కుమార్ - తుడా చైర్మెన్ దివాకర్ రెడ్డి కీ గూడూరు లో ఘన స్వాగతం - తుడా చైర్మెన్ దివాకర్ రెడ్డి చేతులమీదుగా సెంట్రల్ లైటింగ్ ను ప్రారంభం - 17 నెలలో మున్సిపాలిటీలో 9 కోట్ల 10 లక్షల రూపాయలతో అభివృద్ధి పనులు:ఎమ్మెల్యే - గూడూరు చెరువు సుందరికరణకు 4 కోట్ల 80 లక్షలు మంజూరు - మున్సిపాలిటీ అభివృద్ధికి అహర్నిశలు కృషి:ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్**








**గూడూరు, (రాజధాని వార్తలు):** గూడూరు మున్సిపాలిటీ అభివృద్ధికి పట్టుదలతో పని చేస్తున్నానని ఎమ్మెల్యే డాక్టర్ పాశిం సునీల్ కుమార్ స్పష్టం చేశారు. గూడూరు పట్టణంలో 70 లక్షల రూపాయలతో నిర్మించిన ఆధునిక సెంట్రల్ లైటింగ్ ప్రారంభోత్సవం మున్సిపాలిటీ అధికారులు నిర్వహించారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో తుడా చైర్మన్ దివాకర్ రెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ పాశిం సునీల్ కుమార్‌లు పాల్గొన్నారు. తుడా చైర్మన్ దివాకర్ మొదటిసారిగా గూడూరు పట్టణానికి విచ్చేయడంతో టీడీపీ నాయుకులు, కార్యకర్తలు, అధికారులు ఘనంగా స్వాగతం పలికారు. శాలువాలు కప్పి గజమాలలతో సత్కరించారు. అనంతరం భారీ ర్యాలీగా పట్టణంలోకి చేరుకొని సెంట్రల్ లైటింగ్‌ను తుడా చైర్మన్ దివాకర్ రెడ్డిచేతుల మీదుగా ప్రారంభించారు. తదుపరి అధికారులు నాయకులతో మున్సిపాలిటీలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై చర్చించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్ మాట్లాడుతూ గూడూరు పట్టణంలో తన హయాంలో జరిగిన అభివృద్ధి తప్ప గత ప్రభుత్వం చేసిందేమి లేదని, మళ్లీ గూడూరు అభివృద్ధిని పట్టాలెక్కించే అవకాశం రావడం అదృష్టంగా భావిస్తున్నట్లు తెలిపారు. గూడూరు పట్టణాన్ని అభివృద్ధి పథంలో మరింత ముందుకు తీసుకెళ్లేందుకు స్థానిక నాయకులు, ప్రజలు భాగస్వామ్యం కావాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. గూడూరు మున్సిపాలిటీలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై యాక్షన్ ప్లాన్ తయారు చేస్తున్నామని పేర్కొన్న ఎమ్మెల్యే, ఒక్కొక్కటిగా పూర్తి చేస్తామని తెలియజేశారు. పట్టణంలో ఎల్ఇడి లైట్లు, అన్ని వార్డుల్లో సిసిరోడ్లు, సైడు కాలువల నిర్మాణానికి నిధులు మంజూరయ్యాయని, ప్రాధాన్యత క్రమంలో పనులు చేపడ్తామన్నారు. రూ.9 కోట్లతో తాగునీటి స్కీమ్‌ను పనులు చేపట్టామని, దాంతో గూడూరు ప్రజల దాహార్తి శాశ్వతంగా తీరనుందని తెలియజేశారు. గూడూరు సమీపంలోని టిడ్కో ఇళ్లల్లో అన్ని సౌకర్యాల కల్పనకు చర్యలు చేపట్టనున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. పట్టణంలో పారిశుధ్యానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తామని, అన్ని వార్డుల్లో ఆకస్మికంగా తనిఖీలు చేస్తానని, ఎవరైనా పారిశుధ్య పనుల్లో నిర్లక్ష్యం చూపితే వెంటనే సస్పెండ్ చేస్తామన్నారు. పట్టణంలోని అన్ని రోడ్లను ఆధునికీకరిస్తామన్నారు. పార్కుల అభివృద్ధి, ఇండోర్ స్టేడియం ఏర్పాటుకు చర్యలు చేపడ్తామన్నారు. గూడూరు పట్టణంలో చేపట్టనున్న అన్ని అభివృద్ధి కార్యక్రమాల్లో స్థానిక నాయకులందరూ భాగస్వామ్యమై తమవంతు సహకారం అందించాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 17 నెలలో గూడూరు మున్సిపాలిటీ పరిధిలో దాదాపుగా 9 కోట్ల 10 లక్షల రూపాయలతో అభివృద్ధి పనులు చేపట్టాము అని తెలిపారు. గూడూరు చెరువు అభివృద్ధి కొరకు చెరువు సుందరికరణ చేయాలనీ తుడా చైర్మన్ దివాకర్ రెడ్డి పరిశీలించారు. 4 కోట్ల 80 లక్షలు మంజూరు చేయాలని తాము కోరడంతో ఆయన వెంటనే స్పందించి చెరువు సుందరికరణ కొరకు త్వరలో నిధులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. నెలటూరు పంచాయతీ నందు కూటమి ప్రభుత్వం హయాంలోనే అభివృద్ధి పనులు జరిగాయని అన్నారు. ఈ పంచాయతీ లో 6 మందికి ముఖ్యమంత్రి సహాయనిధి కింద 2 లక్షల 26 వేల 800 అందించామని తెలిపారు. దాదాపుగా 17 లక్షలు కాజువేకి మంజూరు చేసాం అని అన్నారు. గత ప్రభుత్వంలో ఒక్క అభివృద్ధి పని కూడా జరగలేదని, అభివృద్ధి జరగాలంటే అది చంద్రన్న వల్ల మాత్రమే సాధ్యం అవుతుందని అన్నారు. తెలుగు దేశం పార్టీకి బడుగు బలహీన వర్గాల ప్రజలే వెన్నెముక అన్నారు. టెంపుల్‌కి ఒక బీసీ నాయకుడికి చైర్మెన్ అవకాశం కల్పించాము. గత పార్టీలలాగ పదవులు పెద్దోళ్ళకి కట్టబెట్టడం లేదు. పార్టీ కోసం కష్టడిన కార్యకర్తలకే పదవులు ఇస్తున్నాం. కూటమి ప్రభుత్వం వచ్చిన ఈ 17 నెలలో ఎన్నో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను చేపట్టం. గత ప్రభుత్వంలాగా మాటలు చెప్పే ప్రభుత్వం కాదు మాది అన్నారు. చెప్పామంటే చేసి చూపించే ప్రభుత్వం మాది అని అన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి



**ఖమ్మం, (రాజధాని వార్తలు):** ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి.శ్రీజ జిల్లా అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి.శ్రీజ, అదనపు కలెక్టర్ పి.శ్రీనివాస రెడ్డితో కలిసి ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. ఖమ్మం అర్బన్ మండలం పుట్టకోట గ్రామానికి చెందిన భవాని, మరియమ్మ, మమత, రామకళ, శైలజ, మల్లీశ్వరి, లక్ష్మి తమకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కేటాయించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఆర్డిఓ, పీడీ హౌసింగ్ అధికారులకు రాస్తూ తగుచర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. ఖమ్మంలోని అబ్దుల్ కలాం ఆజాద్ స్వయం సహాయక సంఘం తరపున నిర్వహిస్తున్న షాప్ రెంట్ తగ్గించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, మెడికల్ సూపరింటెండెంట్‌కు రాస్తూ నిబంధనల ప్రకారం అవసరమైన చర్యలు తీసుకో వాలని అదనపు కలెక్టర్ తెలిపారు. ముదిగొండ మండలంలో వల్లభి గ్రామ యువత గ్రామంలోని గ్రంథాలయం పరిశీలించి మూసి ఉంచిన బి.డి.సి. సెంటర్‌ను ప్రారంభించి యువత పోటీ పరీక్షలకు సన్నద్ధమయ్యే విధంగా అవసరమైన పుస్తకాలు అందుబాటులో ఉంచాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, సెక్రటరీ గ్రంథాలయ సంస్థకు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ 9వ డివిజన్ కార్పొరేటర్ షేక్ జాన్ బీ రోటరీ నగర్‌లో ఇండ్ల మధ్యలో ఏర్పాటు చేస్తున్న సెల్ టవర్‌ను తొలగించుటకు దరఖాస్తు సమర్పించగా ఈఈ పొల్యూషన్ కంట్రోల్ బోర్డుకు రాస్తూ నిబంధన ప్రకారం అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు. ప్రజావాణి కార్యక్రమంలో డీఆర్డిఓ సన్యాసయ్య, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## కుట్ర చేసే బయటకు పంపారు.. కవిత సంచలన వ్యాఖ్యలు

**ఖమ్మం, (రాజధాని వార్తలు):** కొత్త రాజకీయ పార్టీ గురించి తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత కీలక వ్యాఖ్యలు చేశారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ.. బీఆర్ఎస్ పార్టీపై విరుచుకుపడ్డారు. తనను ఏ విధంగా పార్టీ నుంచి బయటకు పంపారనే విషయాన్ని తెలియజేశారు. రాజకీయ పార్టీ గురించి ఇప్పుడప్పుడే ఆలోచన చేయటం లేదని కవిత అన్నారు. బీఆర్ఎస్‌లో నుంచి తనను సస్పెండ్ చేశారని.. ఆ పార్టీతో తనకెటువంటి సంబంధాలు లేవని స్పష్టం చేశారు. కుట్రతో బీఆర్ఎస్ నుంచి తనను బయటికి పంపించారంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. కొంత మంది కుట్ర చేసి తనను.. తన కుటుంబాన్ని బీఆర్ఎస్ పార్టీకి దూరం చేశారన్నారు. తన జీవితంలో చిన్న పొరపాటు కూడా చేయలేదన్నారు.

# శ్రీ సరస్వతీ శిశు మందిర్, ఆర్ ఎస్ ఎస్ ఆధ్వర్యంలో కళత్తూరు గ్రామంలో సేవా కార్యక్రమం

**శ్రీకాళహస్తి, (రాజధాని వార్తలు):** ఇటీవల తిరుపతి జిల్లాలోని రాయల చెరువుకు గండి పడటంతో దాదాపుగా 20 అడుగుల మేర చెరువు కట్ట తెగి దగ్గరలో ఉన్నటువంటి కెవిబిపురం మండలం కళత్తూరు గ్రామం మరియు పాతపాలెం అనే గ్రామాలు నీట మునగడం జరిగింది. ఈ కారణంగా కళత్తూరు గ్రామ ప్రజలు ఇంట్లో ఉన్నటువంటి వస్తువులు మరియు పశువులను కోల్పోవడం జరిగింది. అదేవిధంగా తినడానికి తిండి కట్టుకోవడానికి బట్ట లేక వారం రోజులపాటు ఇబ్బందులకు గురవడం జరిగింది. అందులో భాగంగా శ్రీకాళహస్తి పట్టణంలోని శ్రీ సరస్వతీ శిశు మందిర్ మరియు సేవా భారతి (ఆర్ఎస్ఎస్) ఆధ్వర్యంలో కళత్తూరు గ్రామంలోని 450 కుటుంబాలకు మరియు పాతపాలెం నందలి 60 కుటుంబాలకు చీరలు మరియు దుప్పట్లను పంచిపెట్టడం జరిగింది. ఈ సందర్భంగా పెద్దలు మాట్లాడుతూ ఎక్కడైనా ఎప్పుడైనా ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు ఎటువంటి లాభాపేక్ష లేకుండా తక్షణమే ముందుండి సేవ చేయడంలో ఆర్ఎస్ఎస్ మరియు శ్రీ సరస్వతి శిశు మందిరాలు ముందు ఉంటాయని, అందులో భాగంగానే కళత్తూరునందు సంభవించిన ప్రకృతి వైపరీత్యాన్ని దృష్టిలో ఉంచుకొని ఈ గ్రామ ప్రజలకు సహాయ సహకారాలను అందించడం జరిగింది అన్నారు. మానవ సేవయే మాధవసేవ అనే భావంతో ఈ కార్యక్రమానికి సహాయ సహకారాలు అందించిన ప్రతి ఒక్కరికి




ధన్యవాదాలు తెలియజేశారు. ఆర్ఎస్ఎస్ పెద్దలు అంజూరు బాలసుబ్రమణ్యం శ్రీ సరస్వతి శిశు మందిర్ పాఠశాల అధ్యక్షులు చాగణం భక్తవత్సలయ, మంగిరెడ్డి, సుబ్రహ్మణ్యం రెడ్డి, నాగరాజులు, ఉమాశంకర్, అమరా వతి, పద్మశ్రీ, కిషోర్, తరుణ్, చందు, ప్రసాద్, సుధాకర్ పాఠశాల మాతాజీలు పాల్గొనడం జరిగింది.

# అర్బన్ నక్సల్స్‌పై కేంద్ర మంత్రి బండి సంజయ్ సంచలన వ్యాఖ్యలు



**సిరిసిల్ల, (రాజధాని వార్తలు):** అర్బన్ నక్సల్స్ పట్టణాల్లో జల్సా చేస్తున్నారని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ విమర్శించారు. వారిని చూసి మోసపోవద్దంటూ ప్రజలకు ఆయన స్పష్టం చేశారు. మంగళవారం వేములవాడలో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ ఏ పార్టీ అధికారంలో ఉన్నా.. పైరవీలు చేసుకుంటూ ఆస్తులు పోగేసుకుంటున్నారని అర్బన్ నక్సల్స్‌పై నిప్పులు చెరిగారు. వారి మాటలు నమ్మి అమాయక,పేద ప్రజలు తుపాకీ పట్టి అడవుల్లో తిండి తిప్పలు లేకుండా తిరుగుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మావోయిస్టుల మరణాలకు అర్బన్ నక్సల్స్ కారకులని తెలిపారు. నక్సల్స్‌కు సపోర్ట్ చేసిన అర్బన్ నక్సల్స్ ద్రోహులని అభివర్ణించారు. తక్షణమే తుపాకీ వీడి జన జీవన స్రవంతిలో కలవాలని మావోయిస్టులకు కేంద్ర మంత్రి బండి సంజయ్ సూచించారు. మరో 4 నెలల గడువు మాత్రమే ఉదంటూ ఈ సందర్భంగా మావోయిస్టులకు ఆయన గుర్తు చేశారు. వచ్చే మార్చి నాటికి మావోయిజాన్ని అంతం చేసి తీరుతామని కేంద్ర మంత్రి బండి సంజయ్ స్పష్టం చేశారు. ఆంధ్రప్రదేశ్ అల్లూరి సీతారామరాజు జిల్లాలోని మారేడుమిల్లి ఏజెన్సీ ప్రాంతంలో మంగళవారం తెల్లవారుజామున భారీ ఎన్‌కౌంటర్ జరిగింది. దీనిలో మావోయిస్టు కేంద్ర కమిటీ సభ్యుడు, అగ్రనేత హిడ్మాతోపాటు పలువురు మావోయిస్టులు మరణించారు. వారి మృతదేహాలను పోస్ట్‌మార్టం నిమిత్తం రంప చోడవరం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఈ నేపథ్యంతో ఆ ప్రాంతంలో భారీగా పోలీసులను మోహరించారు. మరోవైపు 2026 మార్చి నెలాఖరు నాటికి దేశంలో మావోయిస్టులను నిర్మూలిస్తామని కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేసింది. ఆపరేషన్ కగార్‌ను తెరపైకి తీసుకువచ్చి.. మావోయిస్టులు లక్ష్యంగా వారి ప్రభావిత ప్రాంతాల్లో భద్రతా బలగాలతో కూంబింగ్ నిర్వహిస్తోంది. దాంతో వేలాది మంది మావోయిస్టులు మరణించారు. వందలాది మంది ప్రభుత్వం ఎదుట లొంగిపోయారు. భారీగా మావోయిస్టులను అరెస్ట్ చేశారు. మార్చి నెలాఖరు నాటికి మావోయిస్టులను నిర్మూలించడమే లక్ష్యంగా కేంద్రం వ్యూహాత్మకంగా అడుగులు వేస్తోంది.

# ట్రైలర్: 'యూరి' డైరెక్టర్.. ఒళ్లు గగుర్పొడిచే టార్చర్..




'యూరి: ది సర్జికల్ స్ట్రైక్' లాంటి బ్లాక్‌బస్టర్ తర్వాత డైరెక్టర్ ఆదిత్య ధర్ నుంచి ఆరేళ్ల గ్యాప్ వచ్చింది. ఇంత గ్యాప్ తీసుకుని ఆయన ఏం చేస్తున్నాడా అని ఆడియన్స్ ఎదురుచూస్తుండగా, ఇప్పుడు "ధురంధర్" అంటూ ఒక పవర్ ప్యాక్డ్, రా యాక్షన్ ట్రైలర్‌తో షాక్ ఇచ్చాడు. డిసెంబర్ 5న రిలీజ్ కానున్న ఈ సినిమా ట్రైలర్ ని రిలీజ్ చేశారు. ఇక ట్రైలర్ చూస్తుంటే, ఇది కేవలం యాక్షన్ సినిమా కాదు, అంతకుమించి ఒళ్లు జలదరించే హింస, పచ్చి నిజాలు ఉన్నట్లు కనిపిస్తోంది. ఈ ట్రైలర్ సినిమాలోని మెయిన్ క్యారెక్టర్లను పరిచయం చేసే తీరు చాలా భయంకరంగా ఉంది. ముఖ్యంగా అర్జున్ రాంపాల్ పోషించిన 'మేజర్ ఇక్బాల్' ఐఎస్ఐ ఏజెంట్‌గా పాత్రను పరిచయం చేసిన విధానం గూస్‌బంప్స్ తెప్పిస్తుంది. ఒక వ్యక్తి శరీరం నుంచి కొక్కేలతో మాంసాన్ని వేలాడదీస్తున్నట్లు చూపించిన షాట్స్ చాలా డిస్టర్బింగ్‌గా, రాగా ఉన్నాయి. రణ్‌వీర్ సింగ్ ఈ సినిమాలో హీరోగా, ఒక కొత్త రకమైన లాంగ్ హెయిర్, గడ్డంతో రగ్డ్ లుక్‌లో కనిపిస్తున్నాడు. ట్రైలర్ మొత్తం ఇండియా పాకిస్తాన్ సెటప్‌లో, టెర్రరిజం చుట్టూ తిరుగుతుందని అర్థమవుతోంది. ఈ కథ 2000ల తొలినాళ్లలో హిజ్బుల్ ముజాహిదీన్‌లో అండర్‌కవర్‌లో చొరబడిన మేజర్ మోహిత్ శర్మ (ఇఫ్తికార్) నిజ జీవిత కథ ఆధారంగా తెరకెక్కినట్లు ప్రచారం జరుగుతోంది. ఈ సినిమాలో స్టార్ కాస్టింగ్ గట్టిగానే ఉంది. నేషనల్ సెక్యూరిటీ అడ్వైజర్ అజిత్ దోవల్ పాత్ర స్ఫూర్తితో ఆర్. మాధవన్ 'అజయ్ సన్యల్'గా కనిపిస్తుండగా, సంజయ్ దత్ 'ఎస్పీ చౌదరి అస్లాం'గా, అక్షయ్ ఖన్నా 'రెహ్మాన్ డకైత్'గా పవర్ ఫుల్ రోల్స్‌లో కనిపించారు. ట్రైలర్ మొత్తం యాక్షన్ మోడ్‌లోనే సాగింది. అయితే, ఇది రొటీన్ బాలీవుడ్ దేశభక్తి టెంప్లేట్‌ను ఫాలో అవుతుందా అనే అనుమానం కూడా కలుగుతోంది. కానీ, డైరెక్టర్ ఆదిత్య ధర్ 'యూరి'తో ప్రూవ్ చేసుకున్నాడు కాబట్టి, యాక్షన్ సీక్వెన్సులు, థ్రిల్లింగ్ ఎలిమెంట్స్ సినిమాకు ప్లస్ అయ్యేలా ఉన్నాయి. అయితే, ట్రైలర్‌లో చూపించిన హింస డోస్ కాస్త ఎక్కువగానే ఉంది. ఇది ఫ్యామిలీ ఆడియన్స్‌ను ఎంతవరకు ఆకట్టుకుంటుందో చూడాలి.

# మహేష్ కూడా మైండ్‌లో బ్లైండ్‌గా ఫిక్సైపోయాడు



సూపర్ స్టార్ మహేష్ తన సినిమా ప్రచార కార్యక్రమాల్లో చాలా సింపుల్‌గా పాల్గొంటాడు. బులుగు షర్ట్ వేసుకొని చాల సింపుల్‌గా వచ్చేస్తాడు. తాను ఏ సినిమా చేసినా? అటెండ్ అయ్యే ఈవెంట్ ప్రీ రిలీజ్ ఒక్కటే కాబట్టి మైండ్‌లో అలా ఫిక్సై బ్లైండ్‌గా వచ్చేస్తాడు. కాసేపు జరిగే ఎంటర్‌టైన్‌మెంట్ ప్రోగ్రామ్ చూసి చివర్లో మాట్లాడి వెళ్లిపోవడం అలవాటు. దాదాపు కొన్ని దశాబ్దాలుగా మహేష్ చేస్తోన్నది అదే. కానీ మహేష్ జీవితంలోకి రాజమౌళి ఎంటర్ అయిన దగ్గర నుంచి సీనే మారిందన్నది క్లియర్. ఇటీవలే జరిగిన 'ఎస్ ఎస్ ఎంబీ 29 వారణాసి' ఈవెంట్‌లో మహేష్ ఎంత హంగామా చేసాడో తెలిసిందే. మహేష్ ఈవెంట్‌కి తన స్టైల్లో వస్తానంటే జక్కన్న కుదరదన్నాడు. తాను డిజైన్ చేసిన దుస్తులు వేసుకుని రావాలని ఆదేశించాడు. దీంతో ఆయన ఆదేశాల మేరకు మహేష్ అలాగే ముస్తాబై వచ్చాడు. తనని అలా చూసుకునే మహేష్ సర్ ప్రైజ్ అయ్యాడు. ఎప్పుడు రెగ్యులర్ దుస్తులు ధరించే మహేష్ తనకు తానే కొత్తగా కనిపించాడు. జక్కన్నతో సినిమా అంటే మామూలుగా ఉండదని అప్పటికే అర్దమైంది మహేష్ కి. చిన్న ఈవెంట్ విషయంలోనే మహేష్‌ని అంత కొత్తగా ప్రజెంట్ చేసాడంటే ముందు ముందు జరిగే ఈవెంట్లలో మహేష్‌ని ఇంకెంత స్టైలిష్ గా చూపిస్తాడు? అన్న చర్చ నెట్టింట జరుగుతోంది. వేడుక రోజే భవిష్యత్ ఈవెంట్లలలో తనతో చొక్కా విప్పించినా విప్పించేస్తాడని మహేష్ అనేసాడు. అంటే తదుపరి జరిగేది అదే కార్యక్రమమని మహేష్ కూడా మైండ్ లో బ్లైండ్‌గా ఫిక్సైపోయాడు. ఈ సినిమా కోసం మహేష్ లుక్ మార్చాడు.


బాడీ షేప్ మార్చాడు. లుక్ పరంగా సిక్స్ ప్యాక్‌లోకి మారాడు. మరి ఆ సిక్స్ ప్యాక్‌ని సినిమాలో చూపిస్తే కిక్ ఏముంటుంది? సినిమాలో ఎలాంటి స్టార్ అయినా చొక్కా విప్పుతాడు. ఏదో యాక్షన్ సీన్‌లో దేహం హైలైట్ అవుతుంది. అది కాదు కదా? అభిమానులు..తెలుగు ఆడియన్స్ కోరుకునేది. ప్రచార కార్యక్రమాల్లో చొక్కా విప్పితేనే హైలైట్. రాజమౌళి కూడా మహేష్ విషయంలో ఇలాగే ఆలోచిస్తాడని అంచనాలు తెరపైకి వస్తున్నాయి. దాని ఆధారంగానే మహేష్ ఇంకా చొక్కా విప్పిస్తారేమోనని కంగారు పడ్డానన్నారు. కానీ ఏదో రోజు అది జరుగుతుందని మాత్రం మహేష్ ఫిక్సై ఉన్నాడు. రాజమౌళి కూడా ఈ విషయంలో ఎంత మాత్రం తగ్గడు. తన హీరోని ఎలా చూపించాలో? ఎంతలా హైలైట్ చేయాలో? అతడి కన్నా ఎవరికి గొప్పగా తెలుస్తుంది.

# కన్ఫర్మ్‌గా ఆమెది లవ్ మ్యారేజ్..!



గత ఏడాది రవితేజ హీరోగా వచ్చిన 'మిస్టర్ బచ్చన్' సినిమాతో హీరోయిన్‌గా తెలుగు ప్రేక్షకులకు పరిచయం అయిన ముద్దుగుమ్మ భాగ్య శ్రీ బోర్సే ప్రస్తుతం టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీగా ఉంది. ప్రస్తుతం ఆంధ్రా కింగ్ తాలూక సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు రెడీగా ఉన్న ఈ అమ్మడు మరిన్ని తెలుగు సినిమాలు చేస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఇటీవలే ఈమె కాంత సినిమాతో వచ్చింది. దుల్కర్ సల్మాన్ హీరోగా నటించిన ఆ సినిమాలో భాగ్యశ్రీ నటనకు మంచి మార్కులు పడ్డాయి. పాత కాలం తరహా హీరోయిన్ పాత్రను పోషించి మెప్పించింది. ఆ సినిమా విభిన్నమైన అనుభవంను తనకు ఇచ్చింది అంటూ ఇటీవల ఒక ఇంటర్వ్యూలో భాగ్యశ్రీ బోర్సే చెప్పుకొచ్చింది. ఆ ఇంటర్వ్యూలో తన పెళ్లి గురించి కూడా ఆసక్తికర వ్యాఖ్యలు చేయడం జరిగింది. ప్రస్తుతం ఆ వార్తలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఒక ఇంటర్వ్యూలో యాంకర్ మీరు లవ్ మ్యారేజ్ చేసుకుంటారా లేదంటే పెద్దలు కుదిర్చిన వివాహం చేసుకుంటారా అని ప్రశ్నించిన సమయంలో ఆమె క్షణం ఆలోచించకుండా లవ్ మ్యారేజ్ చేసుకుంటాను అంటూ తేల్చి చెప్పింది. అప్పుడు యాంకర్ మీరు ఇప్పుడు ప్రేమలో ఉన్నారా అంటూ ప్రశ్నించింది. అందుకు వెంటనే లేదు, ప్రస్తుతానికి ప్రేమలో లేను అని చెప్పింది. ప్రేమలో లేకుండానే మీరు ప్రేమ వివాహం చేసుకుంటాను అని ఎలా చెబుతున్నారు అంటూ యాంకర్ ప్రశ్నించగా, తనకు ప్రేమ మీద విశ్వాసం ఎక్కువ అని, అందుకే ప్రేమ వివాహం చేసుకోవాలని అనుకుంటున్నట్లుగా చెప్పుకొచ్చింది. లవ్ మ్యారేజ్ ఎప్పుడు, ఏంటి అనేది మాత్రం క్లారిటీ ఇవ్వలేదు. కానీ కన్ఫర్మ్‌గా తాను లవ్ మ్యారేజ్ చేసుకోబోతున్నట్లుగా ప్రకటించింది. ప్రస్తుతం భాగ్యశ్రీ వ్యాఖ్యలు అందరి దృష్టిని ఆకర్షిస్తున్నాయి. సాధారణంగా హీరోయిన్స్ ప్రేమ వివాహం గురించి మరీ ఇంత ఓపెన్‌గా మాట్లాడటం మనం అరుదుగా చూస్తూ ఉంటాం. ఒక హీరోయిన్ ప్రేమలో ఉన్నప్పటికీ తాను ప్రేమ వివాహం చేసుకుంటాను అని చెప్పేందుకు భయపడుతుంది. కాస్త ఆలోచించి ఇప్పుడే చెప్పలేను అన్నట్లుగా వ్యాఖ్యలు చేస్తుంది. కానీ భాగ్యశ్రీ బోర్సే మాత్రం తాను లవ్ మ్యారేజ్ చేసుకుంటాను అంటూ తేల్చి చెప్పడంతో అంతా కూడా షాక్ అవుతున్నారు. భాగ్యశ్రీ బోర్సే ఇప్పటికే లవ్ లో ఉందేమో అని కొందరు కామెంట్స్ చేస్తున్నారు. కానీ ఆమె తన లవ్ ఇష్యూ గురించి బయటకు చెప్పాలి అనుకోవడం లేదు. కెరీర్‌లో బిజీగా ఉన్న కారణంగా ప్రేమ విషయాన్ని దాస్తున్న భాగ్యశ్రీ పెళ్లి విషయంలో మాత్రం క్లారిటీగా ఉంది. ఒక అమ్మాయి అప్పటికే ప్రేమలో ఉంటే తప్ప తాను ప్రేమ వివాహం చేసుకుంటాను అని చెప్పదు అని కొందరు విశ్లేషిస్తున్నారు. మరి అసలు విషయం ఏంటి అనేది కాలమే సమాధానం ఇవ్వాల్సి ఉంది. ఇక భాగ్యశ్రీ సినిమాల విషయానికి వస్తే 2023లో యారియన్ 2 సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఆ సినిమా పెద్దగా ఆడకపోవడంతో హిందీలో పెద్దగా ఆఫర్లు రాలేదు. పైగా యారియన్ 2 సినిమాలో ఈమెకు దక్కింది గెస్ట్ రోల్ మాత్రమే. అందుకే మరిన్ని సినిమా ఆఫర్ల కోసం ఈ అమ్మడు గట్టిగానే ప్రయత్నాలు చేసింది. ఫైనల్‌గా ఈ అమ్మడికి మిస్టర్ బచ్చన్ సినిమాలో లీడ్ రోల్ చేసే అవకాశం దక్కింది. బాలీవుడ్‌లో గెస్ట్ రోల్స్‌కి పరిమితం చేస్తూ ఉండగా, సౌత్‌లో మాత్రం ఈమెకు స్టార్‌డం దక్కే హీరోయిన్ పాత్రలు వస్తున్నాయి. అందుకే హిందీ వైపు చూడకుండా ఎక్కువగా సౌత్ సినిమాలు చేయాలని, మరీ ముఖ్యంగా తెలుగు సినిమాలు చేయాలని భాగ్యశ్రీ బోర్సే ప్రయత్నాలు చేస్తుంది అని ఆమె సన్నిహితులు చెబుతున్నారు. భాగ్యశ్రీ ముందు ముందు టాలీవుడ్‌లో మోస్ట్ పాపులర్ హీరోయిన్‌గా గుర్తింపు దక్కించుకునే అవకాశాలు ఉన్నాయి.

# ఆమె వయసు 50... 25 ఏళ్ల కుర్రాడు అయినా ఓకే



బాలీవుడ్‌తో పాటు టాలీవుడ్, కోలీవుడ్ సినిమాల్లో నటించడం ద్వారా పాపులారిటీని సొంతం చేసుకున్న ముద్దుగుమ్మ అమీషా పటేల్. పాతిక సంవత్సరాలుగా గ్లామర్ ప్రపంచంలో ప్రేక్షకులకు వినోదాన్ని పంచుతున్న ఈ అమ్మడు మరిన్ని సినిమాలతో ముందు ముందు ఆకట్టుకుంటాను అంటోంది. అయిదు పదుల వయసుకు చేరువ అయినప్పటికీ ఇప్పటికీ పెళ్లికి దూరంగా ఉన్న అమీషా పటేల్ తనకంటూ ఒక మంచి జోడీ కోసం వెతుకుతున్నట్లు చెప్పుకొచ్చింది. వయసుతో సంబంధం లేకుండా, తన వయసులో సగం ఉన్న కుర్రాడితోనూ డేటింగ్‌కి రెడీ అన్నట్లుగా అమీషా పటేల్ వ్యాఖ్యలు చేసింది. ఇప్పటికీ నా కంటే వయసులో చాలా చిన్నవారు నాపై ప్రేమను చూపిస్తూ, ప్రేమిస్తున్నాం అని చెప్పడం ఆశ్చర్యంగా అనిపిస్తూ ఉంటుంది అని తాజాగా ఒక చిట్ చాట్‌లో అమీషా పటేల్ చేసిన వ్యాఖ్యలు చర్చనీయాంశం అయ్యాయి. నా అభిప్రాయాలను గౌరవిస్తూ, నన్ను ఇష్టపడటం మాత్రమే కాకుండా, నాకు సంబంధించిన అన్ని బాధ్యతలు తనవిగా భావించిన వ్యక్తి ఎదురైతే తప్పకుండా పెళ్లి చేసుకుంటాను. పెళ్లికి నేను ఎప్పుడూ వ్యతిరేకం కాదు అంటూనే మంచి వ్యక్తి తారస పడటం లేదు అంటూ అమీషా చేస్తున్న వ్యాఖ్యలు విడ్డూరంగా ఉన్నాయి అంటూ నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. ప్రస్తుతం సోషల్ మీడియాలో అమీషా పెళ్లి గురించి రకరకాలుగా పుకార్లు షికార్లు చేస్తున్నాయి. ఇక ఆమె పెళ్లి చేసుకోదు అని ఆ మధ్య వార్తలు వచ్చాయి. పెళ్లి చేసుకోవడం పట్ల ఆమెకు ఆసక్తి లేదు అనే పుకార్లు షికార్లు చేశాయి. కానీ వాటిని కొట్టిపారేస్తూ తప్పకుండా పెళ్లి చేసుకుంటాను అంటూ చెప్పుకొచ్చింది. అయిదు పదుల వయసులో పెళ్లి చేసుకోవడం ఏంటో అంటూ చాలా మంది ఆమెను విమర్శిస్తూ సోషల్ మీడియాలో కామెంట్స్ చేస్తున్నారు. అమీషా పటేల్ తనకంటే చాలా చిన్న కుర్రాడిని అయినా పెళ్లి చేసుకునేందుకు రెడీ అంటోంది. అయితే ఆమెతో ప్రేమ వ్యవహారం, డేటింగ్‌కు అయితే కుర్రాళ్ళు ఓకే అంటారు కానీ పెళ్లికి ఓకే అనే కుర్రాళ్లు ఉంటారా అనే అనుమానాలను కొందరు వ్యక్తం చేస్తున్నారు. ఆ మధ్య ఒక సీనియర్ హీరోయిన్‌తో కుర్ర హీరో ప్రేమాయణం అంటూ వార్తలు వచ్చాయి. వారిద్దరి మధ్య దాదాపు 15 ఏళ్ల వయసు తేడా ఉండేది. అయితే ప్రేమ వ్యవహారం కొన్నాళ్లు సాగింది, కానీ పెళ్లి మాత్రం జరగలేదు. ఇద్దరి మధ్య విభేదాల కారణంగా విడిపోయారు. వయసు తేడా కారణంగానే వారి పెళ్లి జరగలేదు అనేది చాలా మంది అభిప్రాయం. అసలు విషయం ఏంటి అనేది వాళ్లు ఇప్పటి వరకు నోరు విప్పి చెప్పలేదు. కనుక ఈ సీనియర్ హీరోయిన్ సైతం కుర్రాడితో ప్రేమలో పడితే అలాంటి పరిస్థితి ఎదురుకావచ్చు అనే అభిప్రాయం వ్యక్తం అవుతోంది. వయసులో తనకంటే చాలా చిన్నవాడితో అయినా పెళ్లికి సిద్ధం అంటూ అమీషా పటేల్ చేసిన వ్యాఖ్యలు ప్రస్తుతం నెట్టింట చర్చనీయాంశంగా మారాయి. కొందరు ఆమె ఓపెన్‌గా చేసిన ప్రకటనను అభినందిస్తూ కామెంట్స్ చేస్తూ ఉంటే, కొందరు మాత్రం ఇన్నాళ్లు పెళ్లికి దూరంగా ఉండి ఇప్పుడు కుర్రాడు అయినా ఓకే అంటూ మాట్లాడటం ఏంటో విడ్డూరంగా ఉందని అంటున్నారు. 2007 వరకు వరుస సినిమాలు చేసిన అమీషా పటేల్ ఆ తర్వాత కాస్త తగ్గించింది. ఇప్పుడు గదర్ 2 సినిమా హిట్ కావడంతో సెకండ్ ఇన్నింగ్స్ మొదలు పెట్టింది. క్యారెక్టర్ ఆర్టిస్టుగా, లీడ్ రోల్స్‌లో సినిమాలు చేసేందుకు తాను రెడీగా ఉన్నాను అంటూ ఫిల్మ్ మేకర్స్‌కి అమీషా పటేల్ సిగ్నల్ ఇస్తుందట. అయితే అమీషా కోరుకున్న పాత్రలు ఆమెకు దక్కుతాయా అనేది చూడాలి. అలాగే ఆమె పెళ్లి విషయమై కాలమే సమాధానం ఇవ్వాలి.

# సీఎం పాలనా దక్షతతో రాష్ట్రానికి పెట్టుబడుల వెల్లువ

**- రెండు రోజుల్లోనే 613 ఒప్పందాలు, రూ.13.25 లక్షల కోట్ల పెట్టుబడుల సాధన - 16 లక్షల మందికి ఉద్యోగ ఉపాధి అవకాశాలు - సీఐఐ సమ్మిట్ విజయవంతంతో ఏపీ వైపు ప్రపంచం చూపు - జిల్లాలో ప్రఖ్యాత కంపెనీల పెట్టుబడులు - నాడు గత పాలకుల నిర్లక్ష్యంతో పారిశ్రామిక తిరోగమనం - నేడు పరిశ్రమల రాకతో రాష్ట్రం, జిల్లా సమగ్రాభివృద్ధి - ప్రజల తరపున సీఎం చంద్రబాబుకి, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేష్ కు ప్రత్యేక కృతజ్ఞతలు - ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి**



**నెల్లూరు, (రాజధాని వార్తలు):** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాలనా దక్షతతో సీఐఐ సమ్మిట్ ద్వారా రాష్ట్రానికి పెట్టుబడులు వెల్లువలా వచ్చాయని నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి దంపతులు అన్నారు. విశాఖపట్నంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన సీఐఐ సమ్మిట్ విజయవంతం కావడంపై సోమవారం నెల్లూరులోని తమ నివాసంలో మీడియా సమావేశం నిర్వహించారు. సీఎం చంద్రబాబు నాయుడు, ఐటీ మినిస్టర్ నారా లోకేష్ కృషితో సీఐఐ సమావేశం ద్వారా సాధించిన ప్రగతిని, పెట్టుబడులను, జిల్లాకు వస్తున్న కంపెనీలు తదితరాలను వివరించారు. ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ.. దేశంలోనే అత్యధికంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి రూ.13,25,716 లక్షల కోట్ల పెట్టుబడులకు ఎంవోయూలు కుదుర్చుకోవడం ఆనందంగా ఉందన్నారు. ప్రధాని మోదీ, కేంద్ర ప్రభుత్వ సహకారం, సీఎం చంద్రబాబు నాయుడు బ్రాండ్ ఇమేజ్, మంత్రి నారా లోకేష్ పెట్టుబడిదారులతో నిరంతరం జరిపిన సంప్రదింపులతో ఇది సాధ్యమైందన్నారు. సీఎం చంద్రబాబు దూరదృష్టితో ఏపీ మళ్లీ దేశంలోనే నెంబర్ వన్ అవుతోందని చెప్పారు. ప్రభుత్వం తొలుత 8 లక్షల కోట్ల పెట్టుబడులు వస్తాయని అంచనా వేస్తే అంతకు మించి 13.25 లక్షల కోట్లు రావడం గొప్ప విషయమన్నారు. వీటి ద్వారా దాదాపు 16 లక్షల మందికి ఉద్యోగ ఉపాధి అవకాశాలు లభిస్తాయని చెప్పారు. పేపర్లపై కాకుండా భూమిపై శంకుస్థాపనలు చేసి పూర్తి చేసేలా కంపెనీలను ఫాలోఅప్ చేసి ఏర్పాటు చేస్తున్న ఘనత ప్రభుత్వానికే దక్కుతుందని వివరించారు. అలాగే జిల్లా స్థాయిలో 6,815 కోట్ల పెట్టుబడుల ద్వారా 4800 మందికి ఉద్యోగాలు రానున్నాయని వెల్లడించారు. జిల్లాలో జేఎం బాక్సీ గ్రూప్ సంస్థ 3 వేల కోట్లతో మెరైన్ సర్వీస్, లాజిస్టిక్, పోర్ట్ బేస్డ్ కంపెనీ ఏర్పాటు అవుతుందని చెప్పారు. దీని ద్వారా 3 వేల మందికి ఉద్యోగాలు రానాన్నుయని చెప్పారు. 2,200 కోట్లతో ఇండోసోల్ కంపెనీ ఏర్పాటు కానుండగా 500 మందికి ఉద్యోగాలు వస్తాయన్నారు. ఐటీ, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కంపెనీ ఆర్‌సీఆర్‌టీ 1615 కోట్లు పెట్టుబడులు పెట్టనుందని, దీని ద్వారా 1300 మంది ఉద్యోగాలు పొందుతారని వెల్లడించారు. త్వరలోనే గ్లాస్ తయారీ కంపెనీలు రాబోతున్నాయన్నారు. గత ప్రభుత్వ విధానాలతో రాష్ట్రం వదిలి వెళ్లిపోయిన పరిశ్రమలు ఫ్రాంక్లిన్ టెంపుల్‌టన్, లూలూ, బిఆర్ షెట్టి గ్రూప్ టైటాన్ వంటివి తిరిగి రాష్ట్రానికి వస్తున్నాయంటే అది చంద్రబాబు పాలనా నైపుణ్యమని చెప్పారు. 2029 నాటికి రాష్ట్రం దేశంలోనే తొలిస్థానంలో ఉండేలా అభివృద్ధి చేయనున్నారని చెప్పారు. మిగతా రాష్ట్రాలు ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌పై ఉంటే.. సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ వైపు రాష్ట్రాన్ని తీసుకువెళుతున్నారని వివరించారు. పారిశ్రామికంగా రాష్ట్రాన్ని, జిల్లాను తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్న ప్రభుత్వానికి ప్రతి ఒక్కరూ మద్దతుగా నిలవాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. అందరి భాగస్వామ్యంతో జిల్లాను అభివృద్ధి చేసుకోవాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి మాట్లాడుతూ.. గత 17 నెలలుగా సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేష్ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నారని, ఈ పెట్టుబడుల ప్రవాహాన్ని చూస్తుంటే ఇది సరికొత్త ఆంధ్రప్రదేశ్ అని నమ్మకం కలుగుతోందన్నారు. అనుభవం, అడ్మినిస్ట్రేషన్‌కు ఇది నిదర్శనమని చెప్పారు. పెట్టుబడులపై వైసీపీ నాయకులు లేనిపోని తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని, అయినా కూడా పెట్టుబడిదారులు వెనక్కి తగ్గకుండా భారీగా తరలివచ్చారన్నారు. కేవలం ఒక ప్రాంతానికే ప్రాధాన్యం ఇవ్వకుండా మూడు ప్రాంతాలకు సమ ప్రాధాన్యత ఇస్తూ కంపెనీలను తీసుకువచ్చారని ఆమె స్పష్టం చేశారు. ఇంత భారీ స్పందన ఊహించలేదని అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ 20 లక్షల ఉద్యోగాలు సాధించేందుకు చేరువలో ఉన్నామన్నారు. గత ప్రభుత్వం పేపర్‌పై పెట్టుబడులు చూపిస్తే.. కూటమి ప్రభుత్వం వాస్తవ పెట్టుబడులు చూపుతోందని అన్నారు. ఇది మంచి ప్రభుత్వమని, పేదల ప్రభుత్వమన్నారు. అన్యాయం, అక్రమాలు లేకుండా పాలన సాగిస్తున్నారని చెప్పారు. రైతుల కోసం ఈ నెలలోనే రెండో విడత అన్నదాత సుఖీభవ-పీఎం కిసాన్ యోజన నిధులు జమ కానున్నాయని చెప్పారు.

అభివృద్ధిలో అన్ని రంగాలకు ప్రాధాన్యత ఇస్తున్నారని వివరించారు. కోవూరు నియోజకవర్గంలో కంపెనీలు తెచ్చి యువతకు ఉద్యోగావకాశాలు కల్పించే దిశగా పనిచేస్తున్నామన్నారు. నియోజకవర్గాన్ని పారిశ్రామికంగా అభివృద్ధి చేసేందుకు కట్టుబడి ఉన్నామన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర ఎంఎస్ఎంఈ కార్పొరేషన్ డైరెక్టర్ వీరేంద్ర నాయుడు, సాగునీటి సంఘ అధ్యక్షులు బత్తల హరికృష్ణ, టీడీపీ నాయకులు వంశీరెడ్డి, ఇందుకూరుపేట మండల పార్టీ అధ్యక్షులు పవన్‌కుమార్‌రెడ్డి, కే.వి.శేషయ్య, శ్యాంరెడ్డి పాల్గొన్నారు.

## ప్రభుత్వ సంక్షేమ హాస్టల్స్‌లలో మెరుగైన వసతులు కల్పించాలి

**- న్యాయవాది సామాజికవేత్త ఇర్ల వెంకటరమణయ్య**





**నెల్లూరు, (రాజధాని వార్తలు):** నెల్లూరు జిల్లా కలెక్టరేట్లో జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ మొగిలి వెంకటేశ్వర్లుకి జిల్లాలో ఉన్న ప్రభుత్వ సంక్షేమ హాస్టల్స్ లలో మెరుగైన వసతులు కల్పించాలని వినతి పత్రం అందజేసిన న్యాయవాది సామాజికవేత్త ఇర్ల వెంకటరమణయ్య ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లాలో ఉన్న బీసీ హాస్టల్స్, సాంఘిక సంక్షేమ శాఖ వసతి గృహాలలోని విద్యార్థులకు సౌకర్యాలు కరువయ్యాయని తెలుపుతూ పరిశుభ్రత లోపాలు ఉన్నాయన్నారు. మారుతున్న వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా విద్యార్థులకు అందుబాటులో మెడికల్ సిబ్బందిని ఉంచాలని జాయింట్ కలెక్టర్‌ని కోరుతూ పలు పత్రికల్లో వచ్చిన విషయాన్ని ఆయన దృష్టికి తీసుకు వెళ్లారు. వెంటనే చర్యలు తీసుకుంటానని జెసి తెలిపారు.

## టిటిడి ఛైర్మన్ బి.ఆర్.నాయుడు దంపతులకు వేమిరెడ్డి దంపతుల ఆత్మీయ స్వాగతం





**నెల్లూరు, (రాజధాని వార్తలు):** నెల్లూరులోని ఏసీ సుబ్బారెడ్డి స్టేడియంలో టివి5, హిందూధర్మం ఛానళ్ల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిస్తున్న శ్రీ శివ పార్వతుల కల్యాణోత్సవంలో పాల్గొనేందుకు విచ్చేసిన టిటిడి ఛైర్మన్ బి.ఆర్.నాయుడుని నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, కోవూరు ఎమ్మెల్యే, టిటిడి బోర్డు మెంబర్ వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి దంపతులు ఆత్మీయ స్వాగతం పలికారు. విపిఆర్ ఆహ్వానం మేరకు నగరంలోని ఆయన ఇంటికి వచ్చిన బి.ఆర్ నాయుడు దంపతులకు ఎంపీ వేమిరెడ్డి, ఎమ్మెల్యే ప్రశాంతమ్మ పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వారు భేటీ అయి వివిధ అంశాలపై చర్చించారు.

## సాక్షులను కాపాడుకో గోవిందా!

**- రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా.యం.ఉమేష్ రావు**



**శ్రీకాళహస్తి, (రాజధాని వార్తలు):** ప్రపంచ వ్యాప్తంగా ఉన్న కోట్లాది మంది భక్తులు తమ ఇష్టదైవం తిరుమల ఏడుకొండల స్వామి వారికి సమర్పించిన కానుకలను లెక్కించే పరకామణిలో గతంలో జరిగిన దొంగతనం కేసులో ఉన్న సాక్షులను కాపాడుకో గోవిందా అని తెలుగుదేశం పార్టీ బిసి విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా.యం.ఉమేష్ రావు వెంకన్న స్వామిని ప్రార్థించారు. పోలీసు అధికారినే హతమార్చే సాహసం చేశారంటే...ఇక సామాన్యులు ఒక లెక్కనా అని ఆవేదన వ్యక్తం చేశారు. గత వైసిపి పాలకులు మూలన పడేసిన పరకామణి దోపిడీ కేసును పునర్విచారణ చేయడానికి హైకోర్టును ఆశ్రయించి తద్వారా దర్యాప్తు చేపట్టేలా చేసిన పాత్రికేయుడు మాచర్ల శ్రీనివాసులుకు తక్షణమే పోలీసు రక్షణ కల్పించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు, బడుగు బలహీన వర్గాలకు అండగా నిలిచి, దుర్మార్గుల పాలిట సింహస్వప్నంలా ఉండిన స్వర్గీయ పరిటాల రవీంద్ర హత్య నుండి నేటి పరకామణి దోపిడీకి సంబంధించిన కేసులలో పాత్రధారులు అనుమానాస్పద రీతిలో మరణించడానికి సూత్రధారులే కారణం అని ఆరోపించారు. మాజీ మంత్రి, జగన్ రెడ్డి సొంత బాబాయ్ హత్యోదంతంలో కూడా సూత్రధారులు ఎవరో నిర్ధారణ కాకుండానే ఆరుగురు పాత్రధారులు మరణించడం, దాని వెనుక ఉన్న ప్రధాన సూత్రధారి జగన్ రెడ్డి అని లోకమంతా విశ్వసిస్తున్నదని తెలిపారు. పరకామణి దొంగతనం కేసులో ప్రధాన ఫిర్యాదిగా ఉన్న నాటి టిటిడి విజిలెన్స్ ఎస్సై సతీష్ కుమార్ అడ్డు తొలగించే అవసరం ఉన్నది కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న రవికుమార్, వైవి సుబ్బారెడ్డి,కరుణాకర్ రెడ్డి, నాటి ఈవో ధర్మారెడ్డి, పోలీసు అధికారులు, టిటిడి విజిలెన్స్ అధికారులకే అని, కాబట్టి వీరందరిపై హత్య కేసు నమోదు చేసి, తక్షణమే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు.పరకామణి చోరీ కేసులో ప్రధాన ముద్దాయిగా ఉన్న రవికుమార్, కేసుతో సంబంధం కలిగి ఉన్న ప్రతీ ఒక్క నిందితుడికి, ఫిర్యాదిదారులకు, విచారణాధికారులకు మరియు సాక్షులను సూత్రధారుల నుండి ప్రమాదం ఎదురు కాకుండా తగిన పోలీసు రక్షణ కల్పించి, అంతిమ లబ్ధిదారులు మరియు అసలు సూత్రధారులను చట్టపరంగా కఠినంగా శిక్షించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో వన్నెకుల క్షత్రియ సంక్షేమం మరియు అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ మిన్నల్ రవి, తెలుగుదేశం పార్టీ బిసి విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా.యం.ఉమేష్ రావు, తంగేళ్ళపాలెం పిఏసియస్ ఛైర్మన్ బీమాల భాస్కర్, శ్రీకాళహస్తి పట్టణ కార్యనిర్వాహక కార్యదర్శి వజ్రం కిషోర్, నాయీ బ్రాహ్మణ సాధికార సమితి తిరుపతి పార్లమెంటు సోషల్ మీడియా కన్వీనర్ కోట చంద్రశేఖర్, తొట్టంబేడు మండల ప్రధాన కార్యదర్శి చిల్లకూరు బాలసుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

## వైసిపి సాక్షులను అంతం చేసే పాత పద్ధతిని మానుకోవాలి : నెలవల విజయశ్రీ









**సూళ్లూరుపేట, (రాజధాని వార్తలు):** తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) పరకామణి కేసులో కీలకంగా ఉన్న మాజీ విజిలెన్స్ అధికారి వై.సతీష్ కుమార్ అనుమానాస్పద మృతిపై వై.ఎస్.ఆర్. కాంగ్రెస్ పార్టీ యొక్క చీకటి చరిత్రను మరోసారి గుర్తు చేస్తోందని సూళ్లూరుపేట ఎమ్మెల్యే డా.నెలవల విజయశ్రీ ఆరోపించారు. సోమవారం తిరుపతి ప్రెస్ క్లబ్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో చేసిన కీలక ఈసందర్భంగా వారు మాట్లాడుతూ 1. సాక్షులను అంతం చేసే పాత పద్ధతి. సాక్షులు అడ్డుగా ఉన్నారని భావించినప్పుడు వారిని అంతం చేయడమనేది వైసీపీకి పాత అలవాటు. గతంలో పరిటాల రవి హత్య, మాజీ మంత్రి వై.ఎస్. వివేకానంద రెడ్డి హత్య ఉదంతాలలో సాక్ష్యాధారాలను అణచి వేయడానికి, కేసులను తప్పుదోవ పట్టించడానికి జరిగిన ప్రయత్నాలను రాష్ట్ర ప్రజలు ఎవరూ మర్చిపోలేదు." 2. ప్రస్తుతం సతీష్ కుమార్ మృతి రాజకీయ హత్యే?" ఇప్పుడు అదే పద్ధతిని టీటీడీ పరకామణి అవినీతి కేసులో అనుసరిస్తున్నారు. అవినీతిని బయటపెట్టిన సతీష్ కుమార్‌ని అనుమానాస్పద స్థితిలో బలి తీసుకున్నారు. ఇది సాధారణ మృతి కాదు, కేసును నీరుగార్చే ప్రయత్నంలో జరిగిన రాజకీయ హత్య అని మాకు బలమైన అనుమానం ఉంది." 3. బురద జల్లే ప్రయత్నాలు ఫలించవు. "సతీష్ కుమార్ మృతిని కూడా అధికార పార్టీ నాయకులు తెలుగుదేశం పార్టీ మీదకు నెట్టడానికి, బురద జల్లడానికి ప్రయత్నం చేస్తారు. కానీ ఆ అబద్ధపు ప్రచారాలను రాష్ట్ర ప్రజలు, భక్తులు నమ్మే స్థితిలో లేరు. నిజమైన విచారణ జరిపితే, ఈ చీకటి పనులు చేసిన వారి నిజ స్వరూపం బయటపడుతుంది." తీవ్ర డిమాండ్: టీటీడీ పవిత్రతను కాపాడటానికి, అలాగే సతీష్ కుమార్ మృతికి న్యాయం జరగాలంటే, ఈ మొత్తం వ్యవహారంపై నిష్పక్షపాత విచారణకు తక్షణమే ఆదేశించాలని డా.నెలవల విజయశ్రీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# "పార్టీ కార్యాలయాలపై దాడిని ఖండిస్తున్నాం" : కాకాణి








**నెల్లూరు, (రాజధాని వార్తలు):** సత్యసాయి జిల్లా, హిందూపురం నియోజకవర్గంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంపై తెలుగుదేశం పార్టీ గూండాల దాడిని ఖండిస్తూ, శాసనమండలి సభ్యులు పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి , నెల్లూరు రూరల్ ఇంచార్జ్ ఆనం విజయకుమార్ రెడ్డి , వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలతో కలిసి నెల్లూరు నగరంలోని వి.ఆర్.సి.సెంటర్ వద్ద మహనీయుడు డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి, నివాళులర్పించి, నల్ల రిబ్బన్లు ధరించి, భారీ నిరసనను తెలియజేసిన మాజీ మంత్రి వర్యులు మరియు ఉమ్మడి నెల్లూరు జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాకాణి గోవర్ధన్ రెడ్డి మాజీ మంత్రి కాకాణి మీడియాతో మాట్లాడుతూ.. హిందూపురం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంపై తెలుగుదేశం గూండాలు దాడి చేయడం కూటమి అరాచక పాలనకి పరాకాష్ట. ముఖ్యమంత్రి చంద్రబాబుకు స్వయాన బావమరిది బాలకృష్ణ ప్రాతినిథ్యం వహిస్తున్న హిందూపురంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంపై తెలుగుదేశం గూండాలు బీభత్సవం సృష్టించారు. దేశంలో సూర్యచంద్రులు ఉన్నన్ని రోజులు మహనీయుడు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ చిరంజీవిగా ఉంటారు. ఆంధ్ర రాష్ట్రంలో కూటమి ప్రభుత్వంలో మహనీయుడు డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ రచించిన రాజ్యాంగం అపహాస్యం పాలైంది. భౌతికంగా మన మధ్య లేకున్నా, పై లోకం నుండి చంద్రబాబుకు మంచి బుద్ధి ప్రసాదించాలని మహనీయుడు డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్‌ని వేడుకున్నాం. రాష్ట్రంలో నారావారి రెడ్ బుక్ రాజ్యాంగం రాజ్యమేలుతుంది. బ్రిటిష్ పాలనను తలపించే నియంత పాలనను చంద్రబాబు ఆంధ్ర రాష్ట్రంలో సాగిస్తున్నాడు. చంద్రబాబు ప్రభుత్వంలో రాష్ట్రంలో ఎమర్జెన్సీ పరిస్థితులు కన్న ఘోరంగా తయారైంది. ఒకవైపు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయాలపై, నాయకులపై, కార్యకర్తలపై దాడులు చేస్తూ, బీభత్సం సృష్టిస్తూ, మరోవైపు పార్టీ కార్యాలయానికి పరిశీలనకు వెళ్లిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులను పోలీసులను ఉపయోగించి హౌస్ అరెస్టులు చేస్తూ, నోటీసులు జారీ చేస్తూ, అక్రమంగా యస్సీ, యస్టీ కేసులు నమోదు చేస్తున్నారు. తెలుగుదేశం గూండాల దాడులను ప్రశ్నిస్తే అక్రమ కేసులు బనాయించి, వేధించడం దారుణం. కూటమి నాయకులు నేడు మీరు చేసిన పాపాలు, రేపు మీ పాలిట శాపాలుగా పరిణమిస్తాయని గుర్తుంచుకోవాలి. దాడులకు పాల్పడుతున్న తెలుగుదేశం గూండాలు, వారిని ప్రోత్సహిస్తున్న అధికారులు భారీ మూల్యం చెల్లించుకోక తప్పదు. ప్రశ్నిస్తే దాడులు చేయడం, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయాలపై బీభత్సవం సృష్టించడాన్ని కూటమి పార్టీలో ఉన్న భాగస్వామ్య పార్టీలు ప్రోత్సహించడాన్ని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఖండిస్తుంది. నెల్లూరు జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ హిందూపురం వైసీపీ కార్యాలయంపై తెలుగుదేశం గూండాల దాడిని ఖండిస్తూ, పెద్ద ఎత్తున నిరసన తెలియజేస్తున్నాం.

నిరసన కార్యక్రమానికి భారీగా విచ్చేసిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అనుబంధ సంఘాల అధ్యక్షులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నా. ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి మాట్లా డుతూ.. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ హిందూపురం కార్యాలయం పై విధ్వంసం సృష్టించి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులను, కార్యకర్తలను పోలీసులు అడ్డుకోవడాన్ని నెల్లూరు జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తరపున తీవ్ర నిరసనను తెలియజేస్తున్నాం. రాష్ట్రంలో చంద్రబాబు ప్రభుత్వం అరాచక పాలనను సాగిస్తుంది.

ప్రశ్నించే నాయకులపై అక్రమ కేసులు పెట్టిస్తూ, ఆస్తులపై దాడులు చేయిస్తున్నారు. రాష్ట్రంలో చంద్రబాబు పాలనలో ప్రజలు బిక్కుబిక్కుమని భయంతో బ్రతుకుతున్నారు. చంద్రబాబు మోసం చేశాడని ప్రజలందరూ ఇప్పటికే గ్రహించారు. నెల్లూరు జిల్లాలో కాకాణి గోవర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ చేపట్టిన ప్రతి కార్యక్రమానికి ప్రజలు తమ మద్దతును అందిస్తూ, చంద్రబాబు ప్రభుత్వంపై తమ వ్యతిరేకతను తెలియజేస్తున్నారు. ఆనం విజయకుమార్ రెడ్డి మాట్లాడుతూ హిందూపురం వైసిపి కార్యాలయంపై దాడిని రాష్ట్రవ్యాప్తంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఖండిస్తుంది.

మీడియా సమావేశంలో తమను ప్రశ్నించారని తెలుగుదేశం గూండాలు అధికారం ఉందనే అహంకారంతో, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంపై దౌర్జన్యం చేశారు. అధికార పార్టీ నాయకులు చేస్తున్న అరాచకాలకు భవిష్యత్తులో భారీ మూల్యం చెల్లించుకోక తప్పదు.

# శివపార్వతి కల్యాణోత్సవంలో పాల్గొన్న వేమిరెడ్డి దంపతులు


**- శివపార్వతీల కల్యాణ మహోత్సవంలో లాంటి ఆధ్యాత్మిక వేడుకకు నెల్లూరు వేదిక కావడం మనకు గర్వకారణం - టిటిడి ఛైర్మెన్ హోదాలో కలియుగ దైవం వేంకటేశ్వరస్వామి భక్తులకు బిఆర్ నాయుడు చేస్తున్న సేవలు అమోఘం - ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి**










**నెల్లూరు, (రాజధాని వార్తలు):** కార్తీక మాసం విశిష్టతను తెలియజేసేలా, హైందవ సమాజం హర్షించేలా నెల్లూరు నగరంలోని ఏసీ సుబ్బారెడ్డి స్టేడియంలో శివపార్వతుల కల్యాణ మహోత్సవం కన్నుల పండువగా జరిగింది. టీవీ5, హైందవధర్మం ఛానెళ్ల సంయుక్త ఆధ్వర్యంలో టిటిడి ఆలయ పాలక మండలి ఛైర్మెన్ బి ఆర్ నాయుడు సమక్షంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి దంపతులు పాల్గొన్నారు. రెండు తెలుగు రాష్ట్రాల్లోనే కాకుండా కాశీ, కర్ణాటక రాష్ట్రంలోని దావనగిరె పట్టణాలలో నిర్వహించిన ఇలాంటి ఆధ్యాత్మిక వేడుకకు నెల్లూరు వేదిక కావడం తెలుగువారందరికీ గర్వకారనం. విఆర్‌సీ మైదానం నుంచి వైభవంగా సాగిన శ్రీ శివ పార్వతుల శోభాయాత్రలో వేలాదిగా భక్తులను భాగస్వాములను చేసి నెల్లూరు నగరంలో భక్తుల శివ నామ స్మరణలు ప్రతిధ్వనించింది. వేమిరెడ్డి దంపతులు మాట్లాడుతూ బిఆర్ నాయుడు 2013లో తొలిసారి హైదరాబాదులో శ్రీ శివ పార్వతుల కల్యాణం నిర్వహణకు అంకురార్పణ చేసి కార్తీక మాసం వచ్చిందంటే టివి5, హిందూధర్మం ఛానళ్ళు నిర్వహించే శివపార్వతుల కళ్యాణం కోసం భక్తులు ఎదురు చూసేంతగా ఈ ధార్మిక కార్యక్రమం ప్రాచుర్యం పొందిందన్నారు.

కనువిందు చేసేలా జరిగిన శ్రీ శివ పార్వతుల కల్యాణం సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంతో పాటు నెల్లూరు జిల్లా అభివృద్ధి చెందాలని ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డిలు ఆకాంక్షించారు.

# కార్మిక వర్గాన్ని అణచి వేయాలని చూస్తే చరిత్రలో చూడని ఉద్యమాలను చూస్తారు

**తిరుపతి, (రాజధాని వార్తలు):** కార్మిక వర్గాన్ని యాజమాన్యాలకు కట్టుబానిసలుగా మార్చేందుకు తెచ్చిన నాలుగు లేబర్ కోడ్లు అమలులోకి తీసుకొని రావద్దని కార్మిక సంఘాలు కోరుతుంటే రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం మేడే ద్వారా సాధించుకున్న రోజుకి 8 గంటల పనిని ఓటితో కలిపి 12 గంటల పని దినంగా పెంచుతూ చట్టం తీసుకు రావడం దుర్మార్గమని, కార్మిక వర్గాన్ని అణచి వేయాలని ప్రయత్నిస్తే చరిత్రలోనే కనివిని ఎరుగని ఉధ్యమాలను చూడాల్సి వస్తుందని ఐఎఫ్టీయూ నేతలు స్పష్టం చేశారు. 12 గంటల పని విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం తిరుపతి జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ఐఎఫ్టియు ఆధ్వర్యంలో కార్మికులు నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు అనంతరం తమ డిమాండ్‌తో కూడిన వినతి పత్రాన్ని జిల్లా కలెక్టర్కు అందజేశారు. ఈ సందర్భంగా ఐఎఫ్టియు తిరుపతి జిల్లా కోశాధికారి కుడుం విజయ్ కుమార్ మాట్లాడుతూ 12 గంటల పని విధానానికి సంబంధించిన సవరణల బిల్లును 2025 సెప్టెంబర్ 19న అసెంబ్లీలో ఆమోదించి, చట్ట సవరణ చేస్తూ నవంబర్ 3న జీవో నెంబర్ 23 విడుదల చేసింద న్నారు. పని గంటలు పెంచుతూ రాష్ట్ర ప్రభుత్వం తెచ్చిన జీవో నెంబర్ 23ను రద్దు చేయాలని, కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులతో పాటు ఆప్కాస్‌లో ఉన్న కార్మికుల, ఉద్యోగులందరిని రెగ్యులరైజ్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఆటో మోటార్, హమాలీ రంగాలకు సంక్షేమ బోర్డులు ఏర్పాటు చేయాలని, కార్పొరేట్లకు, వివిధ సంస్థలకు విచ్చల విడిగా ఉచితంగా భూములను, రాయితీలను కట్టబెట్టే విధానాలను నిలిపి వేయాలని కోరారు. గూగుల్ డేటా వంటి పర్యావరణ వ్యతిరేక విధ్వంసకర పరిశ్రమలకు అనుమతులు నిరాకరించాలన్నారు. అంగన్వాడీ జిల్లా నాయకురాలు గంగాదేవి మాట్లాడుతూ అంగన్వాడీ, ఆశ వంటి స్కీమ్ రంగాల వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, కార్మికుల కనీస వేతనం 26 వేల రూపాయలకు తక్కువ కాకుండా ప్రకటించాలన్నారు. బిఓసి బోర్డు పథకాలను అమలు చేయాలని, ప్రభుత్వం వాడుకున్న నిధులను బోర్డుకు జమ చేయాలన్నారు. విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ ఆపాలని తొలగించిన కాంట్రాక్టు కార్మికులను విధుల్లోకి తీసుకోవాలని, నిర్వా సితులకు పర్మినెంట్ ఉద్యోగాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. సుప్రీంకోర్టు మార్గదర్శకాలకు, స్ట్రీట్ వెండర్స్ యాక్టుకు విరుద్ధంగా విశాఖలో, ఇతర నగరాలలో, పట్టణాల్లో అక్రమంగా తొలగించిన వీధి విక్రయిదారులందరిని యధాస్థానంలో పెట్టి వారికి రుణ సౌకర్యం కల్పించి పక్కా హక్కులు కల్పించాలని, కార్మిక వర్గాలకు, ప్రజలకు ప్రభుత్వం ఇచ్చిన ఎన్నికల హామీలు అమలు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ తిరుపతి నగర కమిటి అధ్యక్షురాలు సుజాత, నాయకురాలు శశికళ, ఆటో యూనియన్ నాయకులు మల్లి రవి, శీను, హుస్సేన్, బాబు, వేమయ్య, అభిరామ్, ఉదయ్, చిరంజీవి, బాలకృష్ణ, మోహిత్, రాఘవేంద్ర, రాములు, వెంకటేష్, మధు తదితరులు పాల్గొన్నారు.

# RAJADHANI CLASSIFIEDS Ad. Call
## 9440662699, rajadhanivartalu.com

### EDUCATIONAL

- కల్లం ఇంజనీరింగ్ కాలేజీ, గుంటూరు, 0863-2119726
- యస్ ఆర్ ఐ అకాడమీ అఫ్ సైన్సెస్ అండ్ హాస్పిటల్, మంగళగిరి 08645-230101
- ఎయిమ్స్ హాస్పిటల్, మంగళగిరి 9493065718
- యస్ ఆర్ యమ్ యూనివర్సిటీ, ఏపీ నీరుకొండ, 0863-2429299
- విట్ యూనివర్సిటీ, ఏపీ, ఐనవోలు, 0863-2370444
- IVY Overseas, Vijayawada 73375 55680
- VIVA School, Nambur 0866 668 8999
- అరవింద స్కూల్ వేర్ ఈచ్ చైల్డ్ ఈజ్ స్పెషల్, మంగళగిరి 08645-246878
- Eurekha Child, An AID India Initiative, Chennai
89398 20480
- Adarsha Educational Society Visakhapatnam, 0891-287 4605
- SPRITS Colleges, Kadapa, 9848664650
- Centuriaon University Rollavaka, AP 9840015963

### HOSPITALS

- అష్రఫ్ మెటర్నిటీఇ అండ్ టి మల్టీ స్పెషాలిటీ హాస్పటల్, విజయవాడ డా.యం.ఎ. రెహమాన్, 0866-2475087
- చింతలూరు ఆయుర్వేదం డాక్టర్ డి.విశ్వనాథ్, 9032990138
- హాసిని మల్టీ స్పెషాలిటీ హాస్పటల్ మందడం, డా. రహీమ్ బాషా 87902 27564
- శాస్త్రి బామ్ అయుర్, మంగళగిరి, 7999959999
- Manipal Hospitals, Vijayawada, 0866-2469700
- Sri Sivanath Ayurvedic Clinic Vijayawada, 09440 162256
- Rushad Opticals,Mangalagiri 99667 87654

### MATRIMONIAL

- కావ్యశ్రీ మ్యారేజ్ లింక్స్: 1వ, 2వ,లేట్ మ్యారేజెస్, తోడు,సంబధాలు, డైవోర్సీస్, విడోస్, డోయర్స్,పెన్షనర్లకు,అన్ని కులాల వారికీ పోస్ట్ సెటిల్మెంట్లు(స్త్రీలకు ఫ్రీ రిజిస్ట్రేషన్) ఫోన్: 9100669324
- జానీ మ్యారేజ్ లింక్స్, విజయవాడ 985394613
- Post your Alliances ad on Rajadhani Vartalu NewsPaper
- Post your Alliances ad on rajadhanivartalu.com

### REAL ESTATE

- New Sneha Builders & Developers, Kurnool, AP 9440662699
- గాలిసా రియల్ ఎస్టేట్, అమరావతి 9440662699
- Apartments for Sale, Attractive Price,Crystal Constructions, Gated Community, NRI Hospital Road, Srinivasam Apartments, Mangalagiri, 9440662699
- ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల పరస్పర సహాయ సహకార గృహనిర్మాణ సంఘం, 0866-2452129
- ప్రైమ్ లివింగ్ రియల్ ఎస్టేట్ మంగళగిరి, 994860855

### NGO's

- శ్రీ శారదా పీఠం, విశాఖపట్నం 0891-2763332
- జ్ఞానందం, ఐనవోలు చర్చ్ 8790878542
- ఇమ్మానుయేల్ చర్చ్, ఐనవోలు 9866777439
- Christian Rights Protection Service of India, Vijayawada 79897 88645
- రామయ్య చారిటబుల్ ట్రస్ట్ ప్రెసిడెంట్ టి.రమేష్, మంగళగిరి 0863-999999

### RESTAURENTS

- New Continental Park Hotel Vijayawada, 0866-6679999
- అయ్యూబ్ బిర్యానీ హౌస్, ఇబ్రహీంపట్నం 9502727306
- Hotel Ilapuram, Vijayawada 0866-2575251
- Lemontree Premier, Vijayawada, 0866-6919999
- Bismilla Biryani Point Tadepalli, 6300096288
- Khaleel Bhai Family, Restaurent, Guntur 855087555
- Novotel,Vijayawada 0866-6688999
- నాని స్వీట్స్, మంగళగిరి 8374220220, 9989229799
- Lakshmi Mourya Malkapuram, 9052631122
- Seweet Magic, Mangalagiri 9059323334
- Hello Idly, Mangalagiri 95424 93333
- Chill Out Restaurent Undavalli, 8179549922
- Hotel Park Residency Vijayawada-81216 69996

### COMPANIES

- ఈ-కామర్స్ కన్సల్టింగ్ నవీన్, 9008640610
- Insurence needs for NRI's Call 6305479394
- Hareesh Video Shooting 9666643567
- S RICE Traders Vijayawada 9849741984
- రవికాంత్, ఐటీ కన్సల్టింగ్ 9908188454
- ఎక్ట్రానిక్స్ స్మార్ట్ సొల్యూషన్స్, మంగళగిరి 0866-2466675
- ఐవిస్ ఇ-సర్వీలియన్సు కంపెనీ మంగళగిరి, 040-40038590
- నవీన్ ఈకామర్స్ కన్సల్టింగ్ 9008640610
- యూ యస్ ఎ స్మార్ట్ డీల్స్ గ్లోవ్స్ మాస్క్స్ 001-2489965595
- సిహెచ్.చంద్రశేఖర రెడ్డి, ది నూతక్కి పాథమికవ్యవసాయ సహకార పరపతి సంఘం లిమిటెడ్, 08645-275239
- ఇన్కమ్ టాక్స్ ప్రాక్టీషనర్లు మంగళగిరి, 789998999
- Visakha Healthcare 92466 46561
- Vivanta, Vijayawada 0866 664 4444
- Minerva Grand 0866 667 8888
- Rain Tree Park, Nambur, ijmprop.com
- Echo Friendly Bags, Hyderabad-92461 69069
- ఏపీ యస్ యస్ డి సి హెల్ప్ లైన్ తాడేపల్లి, 8004252422
- Sri Venkateswara
panbrokers, Guntur 0863-2228628
- మధు గ్రాఫిక్స్ డిజైనర్, హైదరాబాద్ 6303728907
- AICA Events, 9133133688
- శ్రీ దుర్గా డిజైనర్స్ లేడీస్ టైలర్స్ మంగళగిరి, 9959308664
- Madeena Trading Company Vijayawada, 9000628426
- పొట్లాబత్తుని శ్రీకాంత్ లక్ష్మి సారీస్, మంగళగిరి 08645-234002
- డిజిటల్ ఎక్సపోనెంట్స్, కిషోర్ digitalexponents.in 7793903754
- చైతన్య జి.జి బ్యాంక్, రాయపూడి గుంటూరు జిల్లా, 08645-244266
- ఏపీ యస్ ఆర్ టి హెల్ప్ లైన్ తాడేపల్లి, 0863-2340678
- జవహర్ ఆటోనగర్ ఆటోమొబైల్ టెక్నికల్ అసోసియేషన్ 9394139239, 8143444459
- Capital Way Residency, Tadepalli, 9493523232
- Lemon Tree Hotel, Vijayawada, 866 691 9999
- For Classifieds ad, Call 9440662699
- Rajadhani Real
Estate Plots,Amaravati, AP
Buy / Sell 9440662699

RAJADHANIVARTALU.COM
9440662699


# ఈ క్రాప్ట్ నమోదుపై అవగాహన కల్పించిన విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్ భాస్కర్ నాయక్




**శ్రీకాళహస్తి, (రాజధాని వార్తలు):** శ్రీకాళహస్తి మండలంలోని టి ఎం వి కండ్రిగ గ్రామంలో రైతు సేవా కేంద్ర నందు ఈ క్రాప్ నమోదు గురించి విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్ ఎం.భాస్కర్ నాయక్ అవగాహన కల్పించారు.
ఈ కార్యక్రమంలో ఎస్ వైస్ ఎంపీపీ దోరయ్ రాజ్ రెడ్డి, మాజీ సర్పంచ్ సోయిండి ఈశ్వర్ రెడ్డి, పెనుబాకు కృష్ణమనయుడు, ముని శంకర్ రెడ్డి, లీలయ్య మరియు పానగల్, పెనుబాక, అరవకోత్తూరు, టీఎంవీ కండ్రిగ, చుక్కల నిడిగల్లు, గ్రామ రైతులు పాల్గొన్నారు. మొదట భాస్కర్ నాయక్ మాట్లాడుతూ ఈ క్రాప్ నమోదు వల్ల ప్రభుత్వం ఇచ్చే రాయితీలు, బ్యాంకు రుణాలు, రైతు గిట్టుబాటు ధర మరియు ధాన్యం కొనుగోలు సమయంలో ఉపయోగ పడుతుంది అని, పై తెలిపిన గ్రామాల రైతులు పేర్లు రైతు సేవాకేంద్రం నందు నోటీసు బోర్డు నందు ప్రధర్సించామని తెలిపారు, అందులో ఏదేని పేర్లు, విస్తీర్ణం, ఆధార్ నెంబర్ వంటి తప్పిదాలు ఉంటే రేపు నెల 17 వరుకు అవకాశం ఉందని తెలిపారు.

# రాసి ఇచ్చిన ఆస్తి తిరిగి పొందవచ్చు : మేజిస్ట్రేట్ ఏ.విజయ్ రాజ్ కుమార్




**గజపతినగరం, (రాజధాని వార్తలు):** తల్లిదండ్రులు తమ పిల్లలకు రాసి ఇచ్చిన ఆస్తులను తిరిగి పొందవచ్చునని స్థానిక ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ ఏ.విజయ్ రాజ్ కుమార్ అన్నారు. స్థానిక కోర్టు ఆవరణము మరియు పురిటిపెంటలో సోమవారం సీనియర్ సిటిజన్స్ కు న్యాయ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వృద్ధాప్యంలో తమ పిల్లలు తమ సంక్షేమం పట్ల నిర్లక్ష్యం చేసినా, సక్రమంగా చూడకపోయినా తల్లిదండ్రులు తాము రాసిచ్చిన ఆస్తులను ఆర్డిఓ కోర్టును ఆశ్రయించి తిరిగి పొందే అవకాశం ఉందన్నారు. సీనియర్ సిటిజన్స్ 2007 చట్ట ప్రకారం న్యాయం పొందవచ్చన్నారు.
ఈ కార్యక్రమంలో ఎస్సై కే.కిరణ్ కుమార్ నాయుడు, న్యాయవాదులు సాయి శేఖర్, సీర వాసు, రిటైర్డ్ ఉప విద్యాశాఖ అధికారులు అల్లు అప్పలస్వామి, సుబ్రహ్మణ్యం, సీనియర్ సిటిజన్స్ పాల్గొన్నారు.

# మారని తీరు మరోసారి రూ. 30 వేల లంచం తీసుకుంటూ పట్టుబడిన ప్రభుత్వ ఉద్యోగి

**భద్రాద్రి కొత్తగూడెం, (రాజధాని వార్తలు):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందు తహసిల్దార్ కార్యాలయంలో ఏసీబీ డిఎస్పి రమేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. సివిల్ సప్లై డిప్యూటీ తహసిల్దార్ మహ మ్మద్ యాకుబ్ పాషా అతని సహాయకుడు ఈపాస్ టెక్నికల్ అసిస్టెంట్ విజయ్ ఇల్లందు రేషన్ డీలర్ల సంఘం అధ్యక్షుడు శబరిష్ ద్వారా ఒక డీలర్ నుంచి వసూలు చేసిన 30 వేల రూపాయలను లంచంగా తీసుకుంటుండగా పట్టుకున్నారు. కేసు వివరాలు డిఎస్పి రమేష్ తెలియజేస్తూ.. ఇల్లందు డిటి యాకుబ్ పాషా ఇల్లందు టేకులపల్లి మండలాలకు సివిల్ సప్లై డిప్యూటీ తహసిల్దార్‌గా పనిచేస్తున్నారు. ఈనెల 7వ తేదీన ఒక రేషన్ షాప్‌కు సంబంధించి తూకాల్లో తేడా నేపథ్యంలో 30 వేల రూపాయలు డిమాండ్ చేశారు. ఈ డబ్బులను అతని సహాయకుడు విజయ్, రేషన్ డీలర్ల సంఘం శబరిష్ ద్వారా చెందిన సెల్ఫోన్ దుకాణం వద్ద తీసుకుంటుండగా పట్టుకున్నారు. దీనికి సంబంధించిన పూర్తి ఆధారాలతో ఇల్లందు తహసిల్దార్



కార్యాలయంలో విచారణ చేశారు. పట్టుబడిన పాష 2011లోను కొనిజర్లలో రెవెన్యూ ఇన్స్పెక్టర్‌గా పని చేస్తూ ఒక వైద్యుడి వద్ద 30 వేల రూపాయలు లంచం తీసుకుంటూ పట్టుబడ్డాడని ఏసీబీ డిఎస్పి తెలిపారు. జిల్లాలోని సివిల్ సప్లై ఉద్యోగులలో అత్యధిక ఫిర్యాదులు పాషాపై వచ్చినట్టు ఏసీబీ అధికారులు తెలిపారు.

# పొగాకు సాగు ప్రత్యామ్నాయం పై రైతులకు అవగాహన



**కందుకూరు, (రాజధాని వార్తలు):** పొగాకు సాగు నియంత్రణ పొగాకు ప్రత్యామ్నాయ పంటలపై రైతులకు అవగాహన కార్యక్రమం సోమవారం జరిగింది. ఈ కార్యక్రమంలో 26వ పొగాకు బోర్డ్ వేలం నిర్వహణ అధికారి వి.శివకుమార్ మాట్లాడుతూ ప్రస్తుతం అంతర్జాతీయంగా వాతావరణ పరిస్థితులు ఉన్నాయి కారణంగా పొగాకు పండించే బ్రిజిల్, చైనా, జింబంబే మొదలగు దేశాలలో పొగాకు ఉత్పత్తి అధికంగా ఉన్నదని చెప్పారు. ఈ సంవత్సరం పొగాకు ధరలలో హెచ్చు తగ్గులు ఉండవచ్చును అని రైతులకు తెలియచేశారు. అందువల్ల రైతులు ఎవ్వరూ అధిక ధరలకు బ్యారన్‌లను, పొలాలను కౌలుకి తీసుకొని పొగాకు పంటను సాగు చేసి నష్టపోవద్దని తెలియజేశారు. ఈ సంవత్సరం పొగాకు పంట ధరలు అంత ఆశాజనకంగా ఉండకపోవచ్చునని, మంచి గ్రేడు పొగాకు పండనట్లు అయితే రైతులు మరింత ఇబ్బంది పడవలసి వస్తుందని తెలియచేశారు. పొగాకులో పొటాసియం వినియోగం పెంచడం వల్ల కొంత హై గ్రేడు పొగాకు దిగుబడి సాధించవచ్చు అని పొగాకు మండేల మీద ఎక్కవ కాలం చెడిపోకుండా ఉండే సామర్థ్యం పెరుగుతుందని తెలియజేశారు. రైతు సోదరులు పోగాకు బోర్డు అనుమతి ఇచ్చిన మేరకే పొగాకు పండించాలని కోరారు. ఈ కార్యక్రమం లో పొగాకు బోర్డు క్షేత్ర స్థాయి అధికారి అశోక్ రాజ్, ఐటీసీ కంపెన్ ప్రతినిధి జి.వెంకటేష్, జిపిఐ కంపెనీ ప్రతినిధి షేక్. రబ్బానీ రైతులు పాల్గొన్నారు.

Printed & Published by Pattan Hussain Khan, on behalf of M/S Vastitude Media Pvt.Ltd; Printed at Jagathi Publications Ltd., Sakshi Press, Survey No. 766/2 Ankireddy Palem Village, Guntur Rural, Dist. Guntur-522005, AP; Published at 6-45/1, Thullur Mandal, Guntur Dt,AP-522237; RNI NO: APTEL/2019/77985, Whatsapp: 9440662699,Email: rajadhanivartalu@gmail.com | Web: rajadhanivartalu.com | Founding Editor: Pattan Hussain Khan